## ట్రాక్టర్ ప్రమాదంలో యువకుడి మృతి

**సంగారెడ్డి, డిసెంబరు 23, ప్రభాతవార్త:** ట్రాక్టర్ సిగ్నల్ ఇవ్వకుండా మళ్లించడంతో వెనుకాల వస్తున్న సైకిల్ మోటారు ఢీకొనడంతో యువకుడు అక్కడికి అక్కడే మృతి చెందిన సంఘటన గురువారం రాత్రికి పట్టణంలోని జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. ఎస్ఐ కె శ్రీకాంత్ కథనం ప్రకారం... పట్టణంలోని గడి మహేలాకు చెందిన మంగలి నర్సింలు (38) మహేంద్రా కర్మాగారం నుంచి జహీరాబాద్‌కు ద్విచక్ర వాహనం (ఎపి 12జి 7279)పై వస్తున్న క్రమంలో మొగుడంపల్లి మూల మలుపు వద్ద ముందుగా వెళుతున్న ట్రాక్టర్ (ఎపి 23హెచ్ 4893, ట్రాలీ ఎపిబి 7793, ఇంజన్ హెచ్ఎంటి 6522) సిగ్నల్ ఇవ్వకుండా అతివేగంగా వెళుతూ అకస్మాత్తుగా ట్రాక్టర్‌ను కుడి వైపుకు తిప్పడంతో వెనుకాలే వస్తున్న ద్విచక్ర వాహనం ట్రాక్టర్‌ను ఢీకొంది. ప్రమాదంలో నర్సింలు అక్కడికి అక్కడే మృత్యువాత పడ్డాడన్నారు. మృతుని భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ వివరించారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## పట్టాపాస్ పుస్తకాలు పొందినవారు రైతుబంధుకు అర్హులు

**-జిల్లా వ్యవసాయాధికారి ఆశాకుమారి**

**మెదక్ అర్బన్, డిసెంబర్23 ప్రభాతవార్త:** పట్టాదార్ పాసు పుస్తకాలు కలిగిన వారు రైతుబంధు పొందుటకు అర్హులని జిల్లా వ్యవసాయాధికారి ఆశాకుమారి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 11,706 మంది రైతులు కొత్తగా పట్టాదార్ పాస్ పుస్తకాలు కలిగి ఉన్నారని, వీరంతా జనవరి 7లోగా దరఖాస్తుతో పాటు భూమి పాస్ బుక్ జిరాక్స్ లేదా తహశీల్దార్ డిజిటల్ సంతకం అయిన డీఎస్ పేపర్, ఆధార్ కార్డు జిరాక్స్, సేవింగ్స్ ఖాతా బల్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ వంటి వివరాలను సంబంధిత వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారికి అందజేయాలని ఆమె సూచించారు. రైతుబంధుకు సంబంధించిన డబ్బులు క్రాప్‌లోన్ ఖాతాలో పడినా, బ్యాంక్ ఖాతా క్లోజ్ అయినా కొత్తగా సేవింగ్స్ బ్యాంక్ ఖాతా తెరిచిన వివరాలను వ్యవసాయ విస్తీర్ణ అధికారికి అందజేసి ఖాతా వివరాలను మార్చుకోవాలని ఆమె సూచించారు. ఖాతాలు మార్చుకునే అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆశాకుమారి రైతులకు సూచించారు.



సమావేశంలో సూచనలు చేస్తున్న కర్ణాటక బీదర్ జిల్లా ఎస్పీ కిషోర్ బాబు

## వన్ ఇండియా వన్ పోలీస్‌గా పనిచేయాలి

**-అంతర్‌రాష్ట్ర దుండగుల ఆటకట్టిద్దాం : బీదర్ జిల్లా ఎస్పీ**

**జహీరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రాల సరిహద్దులో దుండగుల ఆట కట్టించేందుకు వన్ ఇండియా వన్ పోలీస్‌లాగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని కర్ణాటకలోని బీదర్ జిల్లా ఎస్పీ కిషోర్ బాబు సూచించారు. శుక్రవారం తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దులో మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ పోలీసులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి జహీరాబాద్ డివిజన్ నుంచి జహీరాబాద్ డిఎస్‌పి రఘు, జహీరాబాద్ సిఐ తోట భూపతి, చిరాగ్‌పల్లి ఎస్ఐ కాశీనాథ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంతా బీదర్ జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పరస్పర అవగాహనతో అంతర్‌రాష్ట్ర నేరస్తుల ఆటలు కట్టించేందుకు చర్యలు తీసుకుందామన్నారు. ఏరియా జ్యూరిడిక్షన్ అనేది పాలన సౌలభ్యం కొసమని, ఏరియాను ఆసరాగా తీసుకుని దుండగులు ఓ రాష్ట్రంలో నేరాలు చేసి మరో రాష్ట్రంలో తలదాచుకుంటున్నారని గుర్తు చేశారు. వన్ ఇండియా వన్ పోలీస్‌లాగా పని చేస్తే నేరస్థుల ఆటలు సాగవన్నారు. కార్యక్రమంలో హుమ్నా బాద్ అడిషనల్ ఎస్పీ శివనుష రాజపుట్, జహీరాబాద్ డిఎస్‌పి రఘు, సిఐ తోట భూపతి, చిరాగ్‌పల్లి ఎస్ఐ కాశీనాథ్, కర్ణాటక, మహారాష్ట్రాల డిఎస్‌పిలు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారని ఎస్ఐ కాశీనాథ్ వివరించారు.

## రామాయంపేట రెవెన్యూ డివిజన్ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం

**పీసీసీ సభ్యుడు చౌదరి సుప్రబాత్‌రావు**



మాట్లాడుతున్న చౌదరి సుప్రబాత్‌రావు

**రామాయంపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** రామాయంపేట రెవెన్యూ డివిజన్ సాధన కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని పీసీసీ సభ్యుడు, అఖిలపక్షం నాయకుడు చౌదరి సుప్రబాతరావు పేర్కొన్నారు. అఖిలపక్షం ఆద్వర్యంలో శుక్రవారం నాడు వ్యాపార వర్గాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఉద్యమానికి పట్టణ ప్రజలు సిద్దం కావాలని పిలుపునిచ్చారు. డివిజన్ సాధనకోసం గతంలో తాను ఆమరణ దీక్షకు పూనుకోగా, మంత్రి హరీష్‌రావు పోలీసులతో బలవంతంగా తన దీక్షను భగ్నం చేయించారని ఆయన ఆరోపించారు. రామాయంపేట నియోజవకర్గ కేంద్రాన్ని కోల్పోవడం, డివిజన్ సాధించకపోవడం, చుట్టుపక్కల కొత్త మండలాలు ఆవిర్భవించడంతో రామాయంపేటకు అన్ని విధాలుగా అన్యాయం జరిగిందని సుప్రభాత్‌రావు ఆరోపించారు. దీనితో పట్టణం రూపురేఖలు కోల్పోయి చిన్న పట్టణాన్ని తలపిస్తుందని, ఇప్పుడు ఉద్యమించకపోతే భవిష్యత్తులేదని ఆయన పేర్కొన్నారు. బీజేపీ మహిళామోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పోచమ్మల అశ్విని మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్ సాధించేవరకు విశ్రమించవద్దని పిలుపునిచ్చారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యమం ఉవ్వెత్తున కొనసాగితే ప్రభుత్వం దిగివస్తుందని అన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాతూరి రాజు మాట్లాడుతూ ఉద్యమానికి అధికార పార్టీవారు మద్దతు పలుకడం లేదన్నారు. మన ఉద్యమ తీవ్రతరం చేస్తే సీఎం దృష్టికి వెలుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పబ్బ సత్యనారాయణ, అఖిలపక్షం నాయకులు అల్లాడి వెంకటేశ్, పోచమ్మల శ్రీనివాస్, చాకలి వెంకటి (వైఎస్), కాంగ్రెస్ పార్టీ పట్టణ అద్యక్షుడు చింతల యాదగిరి, కౌన్సిలర్ బొర్ర అనిల్‌కుమార్, రొయ్యల హరిప్రసాద్, దండు శివశంకర్, మాసాయిపేట మల్లేశం, బిజెపి నాయకుడు మస్కూరి బాల్‌రాజు, ఏబీవీపీ నాయకుడు శశికాంత్, బొట్ల బాబు, జహీర్, వివిద కుల సంఘాల నేతలు దోమకొండ యాదగిరి, సుంకోజు దామోదర్, వ్యాపారసంఘాల నేతలు దోమకొండ రాములు, మద్దెల రమేష్, కన్నాపురం యాదగిరి గౌడ్, యెనిశెట్టి సంతోష్, దారం సంతోష్, సామల రవి, రాజుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## గోవా మద్యం పట్టివేత



అంతరాష్ట్ర మద్యాన్ని స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసుల దృశ్యం

**జహీరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** గోవా నుంచి అక్రమంగా తెలంగాణ రాష్ట్రంలోకి తరలిస్తున్న మద్యం బాటిళ్లను ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జహీరాబాద్ ఎక్సైజ్ సిఐ ఎం అశోక్‌కుమార్ కథనం ప్రకారం... శుక్రవారం ఉదయం చిరాగ్‌పల్లి చెక్ పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న తరుణంలో గోవా నుంచి వస్తున్న ట్రావెల్స్ బస్సును తనిఖీ చేయడం వివిధ రకాల 28 మద్యం బాటిళ్లు లభ్యమయ్యాయన్నారు. మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ అశోక్‌కుమార్ వివరించారు. వాహనాల తనిఖీలోఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ మోహన్‌కుమార్, చెక్‌పోస్టు ఎస్ఐ ప్రతాప్, ఎస్ఐలు రమేశ్, పృథ్వి, శాంత, సిబ్బంది ఉన్నారు.

## దరఖాస్తులు సమర్పించండి

**మెదక్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** కొత్తగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతులు, ప్రభుత్వం అందించే రైతు బంధు పథకం పొందడానికి డిసెంబరు 30వ తెది లోగా ధరఖాస్తులను సమర్పించాలని మండల వ్యవసాయాధికారి లక్ష్మి ప్రసన్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు పూర్తి చేసిన దరఖాస్తు ఫారంతో పాటు, పట్టా పాస్ పుస్తకం, బ్యాంకు ఖాతా, ఆధార్ జిరాక్స్ కాపీలను జత చేసి మండల వ్యవసాయ కేంద్రంలో అందించాలని అన్నారు. దినిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# కేంద్ర ప్రభుత్వంపై బిఆర్ఎస్ ఆగ్రహం

## ఆర్డీఓ కార్యాలయాల ఎదుట నాయకుల రైతు మహా ధర్నా



రైతు మహా ధర్నాలో మాట్లాడుతున్న ఎంపి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి



మహా ధర్నాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** కేంద్రంలోని బిజెపి సర్కారు అవలంభిస్తున్న దురా ్మర్గపు పనులను ఎప్పటికప్పుడు అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని మెదక్ ఎంపి, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ కల్లాలు అంటే కడుపు మంట, తెలంగాణ రైతాంగంపై కేంద్రం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర మెదలు వంచి రైతులకు న్యాయం చేసే వరకు పోరాటం చేస్తామన్నారు. రైతులు కల్లాలు నిర్మించుకుంటే నిధులు తిరిగి ఇవ్వాలని కేంద్ర హుకుం జారీ చేయడం సరికాదన్నారు. రాష్ట్రానికి చెందిన 4 బిజెపి ఎంపిలు ఉన్న పార్లమెంటులో ఎనాడు ప్రజా సమస్యలపై నొరువిప్పిన పాపానపోవడం లేదన్నారు. సిఎం కెసిఆర్ రైతు బిడ్డ కాబట్టే రైతుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. తెలంగాణలో అదాని, అంబానీలు లేరని రైతులు ఉన్నారని తెలిపారు. తెలంగాణలో సిఎం కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే అదర్శంగా నిలుస్తున్నాయన్నారు. తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తుంటే కేంద్ర ప్రభుత్వానికి నచ్చడం లేదన్నారు. కేంద్ర అన్ని రాష్ట్రాలను అభివృద్ధి చేయలేక తప్ప ముందుకు సాగుతున్న తెలంగాణను ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. ప్రభుత్వాలను కూల్చడమే బిజెపి లక్ష్యంగా పెట్టుకుందని మండిపడ్డారు. పిఎం స్వంత రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అదే తెలంగాణ రాష్ట్రంలో రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి సిఎం కెసిఆర్ నాయకత్వంలో దేశ వ్యాప్తంగా పోరాటాలు చేస్తామన్నారు. దుబా ్బక ఎమ్మెల్యే రఘునందన్‌పై అయన తీవ్ర స్థాయిలో విరుచకపడ్డారు. ఎమ్మెల్సీలు ఫారూఖ్ హుస్సేన్, యాదవరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు వంగ నాగిరెడ్డి, రాయిరెడ్డి రాజారెడ్డి, రాగుల సారయ్య, దేవేందర్‌రెడ్డి కోల రమేష్‌గౌడ్, కడతల రవీందర్‌రెడ్డి, బక్కి వెంకటయ్య, రొట్టె రాజమౌళి తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, ధర్మవరం బ్రహ్మం, వంగ తిరుమల్‌రెడ్డి, సిద్ది నాగరాజురెడ్డి, కలకుంట్ల మల్లికార్జున్, కడవేర్గు రాజనర్సు, మోహన్‌లాల్, కొండం రవీందర్‌రెడ్డి, కుంటయ్య, కాముని శ్రీనివాస్, కాముని ఉమేష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

### రైతులే కేంద్రానికి ఓటు ద్వారా బుద్ధి చెబుతారు

**ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి**

**మెదక్ అర్బన్, డిసెంబర్23 ప్రభాతవార్త:** తెలంగాణ రైతులే కేంద్రానికి ఓటు ద్వారా బుద్ధి చెబుతారని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కేంద్ర ప్రభుత్వ రైత వ్యతిరేక విధానాలకు నిరసన జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తా వద్ద నిర్వహించిన మహా ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 150 కోట్లు తిరిగి ఇవ్వాలనడం పట్ల తగిన సమయంలో రైతులే బుద్ధి చెబుతారన్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం ఏర్పడిన టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో అని పట్టు వదలకుండా రాష్ట్రాన్ని సాధించారన్నారు. ఆంధ్ర ప్రాంతంలో కల్లాలపై చేపలు వేసుకుంటే తప్పులేదు కానీ, తెలంగాణలో కల్లాలపై వడ్లు వేసుకుంటే కేంద్రానికి ఏమి నొప్పి అని ప్రశ్నించారు. కేంద్రం పెద్దన్న పాత్ర వ్యవహరించకపోగా, తెలంగాణ ఆదాయాన్ని వేరే రాష్ట్రాల్లో పంచుతున్నారన్నారు. తెలంగాణకు వచ్చే నిధుల్లో కోత విధించడం అనైతికమని, కేంద్రం సహకరించకపోయినా రాష్ట్రంలో రైతుబంధు, రైతుభీమా, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, 24 గంటల ఉచిత విద్యుత్, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నల్లా, మిషన్ కాకతీయ తదితర పథకాలను అమలు చేస్తున్నామన్నారు. పంజాబ్ తరువాత వరి పంటలో ప్రస్తుతం తెలంగాణ రెండవ స్థానంలో ఉందన్నారు. ఇలాంటి సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవని, తెలంగాణను బంగారు తెలంగాణగా చేసిన సీఎం కేసీఆర్ టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చి దేశాన్ని కూడా బంగారు భారత్‌గా చేయడమే లక్ష్యమన్నారు. ఇది ఓర్వలేక బీజేపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ లావణ్యరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, రైతులు పాల్గొన్నారు.

### సంగారెడ్డి టౌన్‌లో..

**సంగారెడ్డి టౌన్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధా నాలను తూర్పారపడుతూ జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయం ముందు బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. సంగారెడ్డి మాజీ శాసన సభ్యులు, హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు కేంద్రానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్బంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ రైతులకు వ్యతిరేకంగా పాలన చేస్తున్న కేంద్రంలోని భారతీయ జనతా పార్టీకి బుద్ధి చెప్పి బిఆర్ఎస్‌ను బలపర్చాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



ఆర్డిఓ కార్యాలయం ముందు అనుచరులతో కలిసి ధర్నా నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్

# విపత్తు సంభవించినప్పుడు ఎన్డీఆర్ఎఫ్ ముందుంటుంది

## అదనపు కలెక్టర్ రమేష్

**మెదక్ అర్బన్, డిసెంబర్23 ప్రభాతవార్త:** ఏదైనా ప్రమాదం, విపత్తు సంభవించినప్పుడు విపత్తు రిస్కును తగ్గించడానికి జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్) ముందుంటుందని అదనపు కలెక్టర్ రమేష్ అన్నారు. కెమికల్ ఫ్యాక్టరీలో ప్రమాదవశాత్తు ఏదైనా గ్యాస్ లీక్ అయినప్పుడు ప్రాణ హాని, ఆస్తి నష్టం జరగకుండా తక్షణమే ఎలా స్పందించాలో అవగాహన కలిగించుటకు శనివారం జిల్లాలోని ఒక కర్మాగారంలో మాక్ డ్రిల్ నిర్వహించనున్నామని ఆయన తెలిపారు. శుక్రవారం తన ఛాంబర్‌లో హాకీంపేట్‌కు చెందిన తెలంగాణ రీజియన్ ఎన్డీఆర్ఎఫ్ అసిస్టెంట్ కమాండర్ దామోదర్ సింగ్‌తో కలిసి సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ దేశంలో ఏదేని విపత్తు జరిగినప్పుడు స్పందించి తక్షణమే తగు సహాయక చర్యలు చేపట్టుటకు కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తు నిర్వహణ సంస్థను ఏర్పాటు చేసిందని, అందులో ఒక భాగమే ఎన్డీఆర్ఎఫ్ అన్నారు. ఏదేని విపత్తు జరిగినప్పుడు ఎన్డీఆర్ఎఫ్ బృందం తక్షణమే స్పందించి రంగంలో దిగి సమయంతో పని లేకుండా సేవలందిస్తుందని రమేష్ అన్నారు. బహుళ నైపుణ్యం, మానవ వనరులున్న ఈ ఫోర్స్ కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా విపత్తు సమయంలో తమ శక్తియుక్తులను ప్రదర్శించి ఆ విపత్తును నియంత్రించడానికి కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగా శనివారం ఉదయం చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని రాధ స్మెల్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కర్మాగారంలో ఉదయం పదిన్నర గంటలకు ఎన్డీఆర్ఎఫ్ బృందం మాక్ డ్రిల్ నిర్వహించి కెమికల్ ఫ్యాక్టరీలలో ఏ కెమికల్ లీక్ కావడం ద్వారా ఏ ప్రమాదం సంభవిస్తుంది, ఎలాంటి తక్షణ చర్యలు తీసుకోవాలో అవగాహన కలిగిస్తుందని అన్నారు. కార్మాగారంలో అందరు ఉద్యోగులు ఈ మాక్ డ్రిల్‌ను గమనించి విపత్తు సమయంలో ఎలా జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన పెంపొం దించు కోవాలని సూచించారు. ఈ మాక్ డ్రిల్‌కు సంబంధించి వీడియో చిత్రీకరించి జిల్లాలోని అన్ని ఫ్యాక్టరీలను అవగాహన నిమిత్తం అందజేయవల సిందిగా ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారికి సూచించారు. ఆర్డీవో, తహశీల్దార్, పోలీ సులు ఈ మాక్ డ్రిల్‌ను పర్యవేక్షించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో డీఎస్పీ శ్రీనివాస్, ఆర్డీవో సాయిరాం, డీఎస్‌వో శ్రీనివాస్, ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ఫ్యాక్ట రీస్ లక్ష్మీకుమారి, మత్స్య శాఖాధికారి రజిని, అగ్నిమాకప కేంద్రం నుండి శ్రీశై లం, తూప్రాన్ ఫారెస్ట్ రేంజ్ అధికారి మోహన్, కలెక్టరేట్ ఏవో యూనుస్ తపాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రమేష్

## అధికార పార్టీ మహా ధర్నాకు అధికారుల అండ

**-ట్రాఫిక్ స్తంభించడంతో ఇబ్బందులు పడ్డ ప్రజలు**

**మెదక్ రూరల్, డిసెంబర్23 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధి విధానాలను ఎండగట్టడానికి భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో మహా ధర్నా జిల్లా కేంద్రం మెదక్‌లోని రాందాస్ చౌరస్తాలో శుక్రవారం జరిగింది. దీనికి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల నుండి భారసా నాయకులు తమ తమ వాహనాల్లో భారీ ఎత్తున తరలి వచ్చారు. సభాస్థలి అయిన రాందాస్ చౌరస్తా వద్ద దాయర రోడ్డు మొత్తాన్ని మూసివేయగా రోడ్డుపై ధర్నాకు వచ్చిన వాహనాలను ఇష్టారీతినా నిలిపివేయడంతో ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు నానా ఇబ్బందులు పడ్డారు. చౌరస్తా ప్రధాన కూడలి కావడంతో గ్రామాల నుండి వచ్చే ప్రజలు మార్కెట్‌కు వెళ్లే క్రమంలో చౌరస్తా నుండే వెళ్లడం మూలాన ఇబ్బందులు ఎదురయ్యాయి. వాహనదారులతో పాటు కాలి నడకన నడిచే ప్రజలు ట్రాఫిక్ జామ్ వల్ల ఇబ్బందులు పడ్డారు. చౌరస్తా నుండి పాత బస్టాండ్ వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపులా వ్యాపార సంస్థల ముందు భారాస నాయకులు వాహనాలు అడ్డుపెట్టడంతో వ్యాపారస్థులు, కొనుగోలుదారులు అసహనం వ్యక్తం చేశారు. తమ వ్యాపారాల ముందు ఎవరైనా కొనుగోలు దారులు ఎప్పుడైనా వ్యాపార నిమిత్తం పార్కింగ్ చేస్తే వెంటనే వాహనాలను అక్కడి నుండి తరిమేయడం లేదా వ్యాపార సంస్థలకు, వాహనాలకు చలాన్లు రాయడం వంటివి చేసి ఇబ్బందులకు గురి చేసే అధికారులు తామే అధికార పార్టీ వాహనాలను చూసి చూడకుండా వదిలిపెట్టడం పలు విమర్శలకు తావిస్తుంది. అలాగే ప్రతిపక్ష నేతలు తమ తమ ధర్నాలప్పుడు అన్ని రకాల ఇబ్బందులు పెట్టే అధికారులు ఇప్పుడు అధికార పార్టీ కావడంతో ప్రేక్షక పాత్ర వహించడానికి తప్పుబట్టారు.



స్తంభించిన ట్రాఫిక్ దృశ్యం



దేహదారుఢ్య పరీక్షలను పరిశీలిస్తున్న సీపీ శ్వేత

## రెండో రోజు ఈవెంట్స్

**- 765 మంది అభ్యర్థులకు గానూ 633 మంది హాజరు**

**- ఉత్తీర్ణత సాధించిన 322 మంది వెనుదిరిగిన 311 మంది అభ్యర్థులు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ మైదానంలో రెండో రోజు పోలీసు కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగుల అభ్యర్థుల దేహదారుఢ్య(ఈవెంట్స్) పరీక్షలను సీపీ శ్వేత నేతృత్వంలో పూర్తి సాంకేతిక పరిజ్ఞానంతో పారదర్శంగా నిర్వహించారు. ఉదయం 4.30 నుంచి దేహ దారుఢ్య పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు ముందుగా వెరిఫికేషన్, బయోమెట్రిక్, రిస్ట్ బ్యాండ్, అర్ఎఫ్ఐడి ఫిజకల్ ఈవెంట్స్ 1600 మీటర్స్, ఎత్తు, లాంగ్ జంప్, షాట్‌పుట్ నిర్వహించారు. ఈవెం ట్స్‌ను సీపీ శ్వేత స్వయంగా దగ్గరుండి పర్యవేక్షణ చేశారు. రెండో రోజు 765 మంది అభ్యర్థులకు 633 మంది అభ్యర్థులు ఈవెంట్స్ కు హాజరయ్యారు. 322 మంది అభ్యర్థులు ఈవెంట్స్‌లో ఉత్తీర్ణత సాధించి తుది పరీక్షకు అర్హత సాధించారు. 311 మంది అభ్యర్థులు వివిధ విభాగాలలో విఫలం చెంది వెనుదిరిగారు. 132 మంది అభ్యర్థులు ఈవెంట్స్‌కు హాజరు కాలేదు. కార్యక్రమంలో పోలీసు అధికారులు సందెపొగు మహేందర్, ఏసీపీ దేవరెడ్డితో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### చిమ్నాపూర్‌ను సందర్శించిన డిప్యూటీ సీఈఓ

**కంది, డిసెంబరు 23, ప్రభాతవార్త:** మండలంలోని చిమ్నాపూర్ గ్రామాన్ని డిప్యూటీ సీఈఓ ఆర్ స్వప్న శుక్రవారం సందర్శించారు. గ్రామంలోని పల్లె ప్రకృతి వనం, తెలంగాణ క్రీడా ప్రాంగణం, స్మశాన వాటిక, డంప్ యార్డు, నర్సరీలను తనిఖీ చేశారు. అక్కడి నుంచి గ్రామ పంచాయితీకి చేరుకుని పంచాయితీ రికార్డులను పరిశీలించారు. గ్రామంలో కొనసాగుతున్న పనులపై అధికారులను, ప్రజాప్రతినిధులను అడిగితెలుసుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రకాశ్‌రాజ్, ఎంపిడిఓ కోట్ల విశ్వప్రసాద్, ఎంపిఓ మహేందర్‌రెడ్డి, పంచాయితీ బాధ్యులు ఉన్నారు.



మెదక్ ధర్నాకు తరలి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

## మెదక్ ధర్నాకు తరలిన బిఆర్ఎస్ నేతలు

**నిజాంపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై చూపిస్తున్న వ్యతిరేక ధోరణికి నిరసనగా మెదక్‌లో ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన మహాధర్నా కార్యక్రమానికి నిజాంపేట మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు పెద్దఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్బంగా ఎంపీపీ దేశెట్టి సిద్దరాములు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పై కేంద్ర ప్రభుత్వం సవతితల్లి ప్రేమ చూపిస్తుందని, రైతులను విస్మరిస్తుందని ముఖ్యంగా తెలంగాణలో పండిన ఒక వరి ధాన్యం గింజను కూడా కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయలేదనది విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు బాల్‌రెడ్డి, దయాకర్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు బిజ్జ సంపత్, తిరుమల్‌గౌడ్, స్వామి, రాజశేఖర్, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

### పంట నష్టపరిహారం చెల్లించాలి

## సిఎం కెసిఆర్‌కు రైతుల పోస్టుకార్డులు



సిఎం కేసిఆర్‌కు పోస్టుకార్డులు పంపుతున్న రైతులు

**పాపన్నపేట, డిసెంబరు 23, ప్రభాతవార్త:** రైతు స్వరాజ్య వేదిక ఆధ్వర్యంలో మాజీ ప్రధాన మంత్రి చరణ్‌సింగ్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం మండల పరిధిలోని కుర్తివాడలో రైతులు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పోస్టుకార్డులు పంపారు. గత ఏడాది నీటిలో మునిగిపోయిన పంటలకు సంబందించి నష్ట పరిహారం ఇంకాచెల్లించలేదని రైతు స్వరాజ్ వేదిక రాష్ట్ర నాయకులు కొండల్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతులందరిని ఆదుకోవాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. జాతీయ స్థాయిలో 2005 జాతీయ విపత్తు చట్టం అమలులో ఉన్నా, ఎన్డీఆర్ఎఫ్ నుంచి ప్రతి సంవత్సరం ఎస్డీఆర్ఎఫ్‌కు నిధులు అందుతున్నా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని విచారం వ్యక్తం చేశారు. నష్టలకు గురైన రైతుల వివరాలను సైతం సేకరించకపోవడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతులకు నష్టపరిహారం అందించేలా చొరవ తీసుకోవాలని కొండల్‌రెడ్డి సూచించారు. కార్యక్రమంలో రైతు స్వరాజ్ వేదిక జిల్లా కన్వీనర్ బాలరాజు, కో-కన్వీనర్ సామ్యూల్, కుర్తివాడ రైతులు ఈర్ల జగన్‌రెడ్డి, పట్లోళ్ల నాగరాజు, కే నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మండల పూజకు రావాలని ఎమ్మెల్యేలకు ఆహ్వానం



పద్మాదేవేందర్‌రెడ్డి,మదన్‌రెడ్డికి ఆహ్వానపత్రికను అందజేస్తున్న దృశ్యం

**మెదక్ మున్సి పాలిటీ, డిసెంబర్ 23ప్రభాతవార్త:** మెదక్‌లోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఈ నెల 27న నిర్వహించనున్న మండల పూజ కార్యక్రమానికి హాజరుకావాలని మెదక్, నర్సాపూర్ ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్ రెడ్డి, మదన్‌రెడ్డిలను శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు లక్ష్మీపతి, శ్రీకాంత్‌రెడ్డి, పురం వెంకట నారాయణ, పార్థీవనాథ్, ఆలయ బాధ్యులు చక్రపాణి, కొండ శ్రీనివాస్, వీరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భగళాముఖి ఆలయ నిర్మాణానికి శ్రీధర్‌గుప్త విరాళం



శ్రీధర్ గుప్తను సన్మానిస్తున్న జెడ్పీటీసీ మహేష్‌గుప్త తదితరులు

**మెదక్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** శ్రీభగళాముఖి ఆలయ (శక్తిపీఠం) నిర్మాణానికి ప్రముఖ వ్యాపారవేత్త, టిఆర్ఎస్‌నేత పైడి శ్రీధర్‌గుప్త రూ. 3 లక్ష విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారు. జెడ్పీటీసీ మహేష్‌గుప్త ఆహ్వానం మేరకు శివ్వంపేటకు వచ్చిన శ్రీధర్‌గుప్త శుక్రవారం దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ట్రస్టు సభ్యులు, హైకోర్టు సీనియర్ న్యాయవాది శివకుమార్‌గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శక్తిపీఠం ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ పూజలు నిర్వహించి వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్బంగా శ్రీధర్‌గుప్త మాట్లాడుతూ 3 లక్షల 11 వేల రూపాయలతో వెండి ఆభరణాలు చేయించి నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సతీమణి సుజాత చేతుల మీదుగా భగళాముఖి దేవాలయానికి అందజేస్తామన్నారు. అనంతరం పైడి శ్రీధర్ గుప్తను జెడ్పీటీసీ సభ్యులు మహేష్‌గుప్త, శక్తిపీఠం ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వశర్మ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచి ఆర్. పద్మావెంకటేష్, వార్డు సభ్యులు వంజరి కొండల్, పోచాగౌడ్, జ్యోతి సింహం, ముద్దగళ్ల లక్ష్మీనర్సయ్య, సూర్యకుమార్‌గౌడ్, ఖదీర్, దొడ్లె అశోక్, ముద్దగళ్ల రాజు, భాస్కర్‌గుప్త తదితరులు ఉన్నారు.

## పాపన్నపేట మండలాన్ని మెదక్ కోర్టుపరిధిలోనే ఉంచాలి

**పాపన్నపేట, డిసెంబరు 23, ప్రభాతవార్త:**

పాపన్నపేట మండలం మెదక్ జూనియర్ సివిల్ న్యాయస్థానం పరిధిలోనే ఉండాలని మండల నాయకులు శుక్రవారం డిమాండ్ చేశారు. మెదక్ కోర్టు పరిధిలోనే మండలాన్ని ఉంచాలని డిమాండ్ చేస్తూ మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి దృష్టికి మండల నాయకులు తీసుకుపోగా స్పందించిన ఎమ్మెల్యే మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి ఫోన్‌లో విషయాన్ని వివరించినట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్బంగా మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు సోములు మాట్లాడుతూ మండలం గతంలో అందోల్ కోర్టు పరిధిలో ఉండేదని, ఇటీవల అల్లాదుర్గంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు కొత్తగా ఏర్పాటు చేసే యోచనలో ఉన్నారని, పాపన్నపేట మండలాన్ని అల్లాదుర్గం కోర్టు పరిధిలో కలిపేందుకు కుట్రలు చేస్తున్నట్లు తెలియవచ్చిందన్నారు. పాపన్నపేట మండలం మెదక్ డివిజన్ పరిధిలో ఉందని, మెదక్ పట్టణానికి పాపన్నపేట కేవలం 7 కిలో మీటర్ల దూరంలో ఉందని, అల్లాదుర్గం 28 కిలో మీటర్ల దూరంలో ఉందని గుర్తు చేశారు. మండలాన్ని మెదక్ కోర్టు పరిధిలో ఉండేలా చూడాలని చేసిన వినతికి ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిలు సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కుబేరుడు, మండల రైతు అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు గురుమూర్తిగౌడ్, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేట డివిజన్ కోరుతూ ఏకగ్రీవ తీర్మానం

**రామాయంపేట మున్సి పాలిటీ, డిసెంబర్ 23, ప్రభాతవార్త :**

రామాయంపేట రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోరుతూ చేపట్టిన మలిదశ ఉద్యమం రోజురోజుకు ఉధృతమవుతుంది. పట్టణంలోని పలు రాజకీయ నాయకులు, వ్యాపార, వాణిజ్య వర్గాలు, యువకులు, కులసంఘాలు కలిసి అఖిలపక్షంగా ఏర్పడి మొదలైన రెవెన్యూ డివిజన్ సాధన పోరాటానికి మద్దతు పెరుగుతుంది. తాజాగా శుక్రవారం నాడు పట్టణంలోని సగర సంఘం సభ్యులు రామాయంపేట రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోరుతూ సంఘంలో ఏకగ్రీవ తీర్మానంచేశారు. అంతేకాకుండా అఖిలపక్షం చేపట్టిన ఉద్యమానికి మేముసైతం అంటూ ముందుకొచ్చారు. ముందుగా సంఘం సభ్యులంతా తీర్మానం చేసి అట్టి తీర్మాణం కాపీని సగర కుల దైవమైన శ్రీ చిత్తారమ్మ అమ్మవారికి సమర్పించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి రెవెన్యూ డివిజన్ ఏర్పాటయ్యే విధంగా మొక్కులు మొక్కుకున్నారు. అంతేకాకుండా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలనే ప్లకార్డులతో పెద్ద ఎత్తున్న నినాదాలు చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ గతంలో కూడా రెవెన్యూ డివిజన్ ఉద్యమంలో బాగంగా తమ సగర సంఘం సభ్యులు పాల్గొన్నామని, అప్పుడు జిల్లా మంత్రి హరీష్‌రావు మాటిచ్చి తప్పాడని అన్నారు. కనీసం ఇప్పుడైన ఈ ఉద్యమానికి స్థానిక అధికార పార్టీ నాయకులు మద్దతు పలికి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిని, మంత్రి హరీష్‌రావును ఒప్పించి రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని కోరారు. గతంలో తాలుకాగా, సమితిగా, నియోజక వర్గ కేంద్రంగా విరాజిల్లిన రామాయంపేట ప్రస్తుతం కేవలం 15 గ్రామాలతో చిన్న మండలంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడి వ్యాపారులు, మరియు కులవృత్తిపై ఆధారపడిన చాలా మంది తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. రామాయంపేటకు పూర్వవైభవం రావాలంటే కేవలం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు ఒక్కటేమార్గమని వారు అన్నారు. వెంటనే రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం రెండుబెడల అధ్యక్షుడు దోమకొండల చిన్న సిద్దరాములు సగర, మర్కు శ్రీరంగం సగర, జిల్లా సగర సంఘం ఉపాధ్యక్షుడు రామారపు యాదగిరి సగర, జిల్లా సగర యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు మర్కు నగేష్‌సగర, సంఘంబాధ్యులు దోమకొండ యాదగిరిసగర, దేశాయిపేట నాగభూషణంసగర, మర్కు గంగారాం సగర, దోమకొండ రాములు సగర, దోమకొండ శ్రీనివాస్ సగర, చిన్న శ్రీనివాస్‌సగర, మర్కు వెంకటేష్‌సగర, యూసుఫ్‌పేట సిద్దరాములుసగర,మర్కు భూమయ్య సగర, రామారపు సత్తయ్య సగర, మర్కు బాలరాజు సగర, మెక్కొండ పోచయ్యసగర, మెక్కొండ గంగాధర్‌సగర, పాపన్నపేట బిక్షపతిసగర, మాసాయిపేట పోచయ్య సగర, రామారపు ఎల్లం సగర, మర్కు అజేష్ సగర, ద్యాప సిద్దరాములు సగర, సుతారి గణేష్ సగర, దోమకొండ చిన్న యాదగిరి సగర, మర్కు మల్లేశం సగర, మర్కు తిర్మలయ్య సగరలతో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.



రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని ప్లకార్డులతో నినాదాలు చేస్తున్న సగర సంఘం సభ్యులు

## విద్యార్థులకు దుస్తుల పంపిణీ

**హుస్నాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త :** పట్టణంలోని ఆరెపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు యూనిఫాంను మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆకుల రజిత మాట్లాడుతూ కార్పొరేట్ ధీటుగానే ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన ఉన్నత విద్యను సుశిక్షితులైన ఉపాధ్యాయులచే సాగిస్తున్నామని రజిత వ్యాఖ్యానించారు.విద్యార్థుల పోషకులకు ఆర్థిక భారం కలగకుండా ప్రభుత్వం పుస్తకాలతో పాటు యూనిఫాంను అందచేస్తోందని అన్నారు.కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యురాలు కాశబోయిన లలిత,ప్రదానోపాధ్యాయులు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నూతన సాంకేతికతతో వ్యవసాయరంగం అభివృద్ధి

**హుస్నాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త :** నూతన సాంకేతిక విధానాలతో వ్యవసాయరంగం పురోభివృద్ధి సాధిస్తుందని గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్ అధ్యక్షతన దేశ్‌పాండే ఫౌండేషన్ ఫీల్డ్‌అసిస్టెంట్లు సంగ శ్రీధర్ అన్నారు. శుక్రవారం రైతు దినోత్సవం సందర్భంగా రైతాంగానికి శుభాకాంక్షలు తెలియచేస్తూ ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సంగ శ్రీధర్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయక్షేత్రంలో ప్రధానమైన ముఖ్యమైన సాగు పద్ధతులను వారికి వివరించారు.ఈ నేపథ్యంలో అనుభవం కలిగిన రైతులతో మిగతా రైతులకు వ్యవసాయపద్దతులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ తోడేటి రమేష్,సంగ శ్రీధర్, ఫౌండేషన్ సభ్యులు శ్రీకాంత్, సదానందం, తిరుపతి, రంజిత్‌కుమార్, ఉదయ్‌కుమార్, రవిందర్, ఆనందం, శ్రీశైలం, శ్రీనివాస్, మహిపాల్, రైతులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి 50 కిలోల బియ్యం వితరణ

**అక్కన్నపేట, డిసెంబరు 23, ప్రభాతవార్త:** అక్కన్నపేట మండలం కుందనవానిపల్లి గ్రామానికి చెందిన పిఎంపి వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ఇటీవల మృతి చెందిన డాక్టర్ పుండరీకం కుమారుడు ఇటీవల మరణించడంతో వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ వారికి 50కిలోల బియ్యంను అందించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రచ్చ సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి చెరుకు సంపత్, ఉపాధ్యక్షులు పోడేటి కుమారస్వామి, గౌరవ అధ్యక్షులు రమణాచారి, గౌరవ సలహాదారు గుడిమల్ల చంద్రశేఖర్, రమేష్, రేగొండ శ్రీనివాస్, భూక్య శ్రీనివాస్, కె.వంశీ తదితరులు పాల్గొన్నారు.

## పేద ఆడబిడ్డలకు వరం 'కళ్యాణలక్ష్మి'

### సర్పంచ్ అచ్చంగారి భాస్కర్

**మర్కుక్, డిసెంబర్ 23 (ప్రభాతవార్త):** సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి పథకం పేద ఆడబిడ్డలకు వరంలా మారిందని మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ అన్నారు. శుక్రవారం మర్కుక్ గ్రామానికి చెందిన ఉస్కెల ఎల్లం, రాజమణిల కూతురు సౌందర్య వివాహం ఇటీవల జరుగగా మంత్రి హరీష్ రావు, పార్టీ మండల అధ్యక్షుడు కర్ణాకర్‌రెడ్డిల సహకారంతో మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కును స్థానిక తహసీల్దార్ భవానితో కలిసి అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, పాపొల్ల రాజు, కర్రోళ్ళ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ మండల కమిటీ అధ్యక్షుడిగా శివుడు

**జగదేవ్‌పూర్, డిసెంబర్ 23 (ప్రభాతవార్త):** టిఎస్‌యుటిఎఫ్ మండల కమిటీ అధ్యక్షుడిగా ఎం.శివుడును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం మండల పరిధిలోని రాయవరం గ్రామ ఎంపిపిఎస్‌లో మండల మహాసభలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గజ్వేల్ వెంకట్‌కిరణ్ హాజరయ్యారై మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ ప్రధాన కార్యదర్శిగా పిల్లి రాజ నర్సింహ, ఉపాధ్యక్షునిగా జి.ప్రవీణ్‌కుమార్, మహిళా ఉపాధ్యక్షురాలిగా ఆర్. మంజుల, ఆడిటర్‌గా ఎన్ఎండి.మహబూబ్‌పాషా, సాంస్కృతిక కన్వీనర్‌గా సిహెచ్.కృష్ణ, కోశాధికారిగా లక్ష్మయ్య, వోటా కన్వీనర్‌గా జి.రాంచంద్రం, కార్యదర్శులుగా సుభాషిణి, కె.రమేష్, ఎన్.బిక్షపతిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శివుడు మాట్లాడుతూ ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**జగదేవ్‌పూర్, డిసెంబర్ 23 (ప్రభాతవార్త):**

మండల పరిధిలోని మునిగడప గ్రామానికి చెందిన పంచెద్దుల మధు ఇటీవల క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మృతిచెందగా శుక్రవారం మృతుని కుటుంబాన్ని మునిగడప మున్నూరుకాపు సంఘం సభ్యులు పరామర్శించారు. మృతుని కుమార్తె పేరుపై బ్యాంకులో రూ.20వేల ఫిక్సిడ్ డిపాజిట్ చేసి అట్టి బాండ్‌ను మృతుని కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మున్నూరుకాపు సంఘం నాయకులు మాట్లాడుతూ అతి చిన్న వయస్సులో క్యాన్సర్ మహమ్మారిసోకి మధు మృతిచెందడం కుటుంబానికి, మున్నూరు కాపు సంఘానికి తీరని లోటు అని అన్నారు. వారి కుటుంబానికి మున్నూరు కాపు సంఘం అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు ముచ్చపతి బాలయ్య, గుర్రం శ్రీకాంత్, ముచ్చపతి రాజు, కొడారి నవీన్, ఆకుల కర్ణాకర్, గుర్రం శ్రీధర్, కృష్ణ, శ్రీనివాస్, వేద, గుర్రం నరేష్, ఆకుల రాజు, రాజేందర్, జగదీష్, రజనీకాంత్, భరత్, గణేష్, వెంకట్, కార్తీక్, రాజేష్, హరిచందర్, అమరేందర్ పాల్గొన్నారు.

## 31వ తేదీలోగా ఎఫ్‌టివోలు పూర్తిచేయాలి

### సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శరత్

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబర్ 23, ప్రభాతవార్త:**

డిఆర్‌డిఎ, పంచాయతీ కార్యాలయాలకు సంబంధించిన తెలంగాణ క్రీడా ప్రాంగణం, నర్సరి, వైకుంఠధామం, వైకుంఠరథం, ఎస్ఎచ్‌జి గ్రూపులకు బ్యాంకు లింకేజిలపై సమీక్ష చేయడం జరిగింది. తెలంగాణ క్రీడా ప్రాంగణానికి సంబంధించిన ఎఫ్‌టిఓ ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ అసంతృప్తి వ్యక్తం చేశారు. నారాయణఖేడ్ క్లస్టర్‌లో ఎక్కువగా పెండింగ్‌లో ఉన్నాయని, డిసెంబర్ 31 లోగా అన్ని క్లస్టర్ లలో ఎఫ్‌టిఓలు పూర్తి చేయాలని సంబంధిత ఎపిడిలకు కలెక్టర్ ఆదేశించారు. నర్సరీలలో 31, డిసెంబర్ లోపు సాయిల్ ఫిల్లీ, విత్తనాల కొనుగోలు పూర్తిచేయాలని క్లస్టర్ వారీగా సంబంధిత ఎపిఓలు పూర్తి బాధ్యత తీసుకొని ప్రభుత్వం నిర్దేశించిన గడువు ప్రకారం 31 డిసెంబర్ లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బ్యాంక్ లింకేజీలో డిసెంబర్ 31వ తేదీ వరకు 85 శాతం పూర్తి చేయాలని డిపిఎంలకు ఆదేశాలు ఇచ్చారు. మున్సిపాలిటీలలో లక్ష్యమును 150 శాతంగా మార్చారు, నిర్ణీత తేదీలోగా టిఎస్‌సిలు ప్రయత్నించాలని కలెక్టర్ ఆదేశించారు. వైకుంఠధామములను అన్ని గ్రామ పంచాయతీలలో పూర్తి స్థాయిలో వినియోగం లోకి తీసుకోవాలని ఆదేశించారు. వైకుంఠరథములు క్లస్టర్‌ల వారీగా నిర్దేశించిన లక్ష్యము ప్రకారం అందుబాటులోకి తీసుకు రావాలని కలెక్టర్ శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.

## ఒక్కో సీసీ కెమెరా 100 మందితో సమానం

### మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

**మెదక్ డిసెంబర్ 23, ప్రభాతవార్త:** ఒక్కో సీసీ కెమెరా 100 మంది సమానమని మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని అన్నారు. శుక్రవారం రేగోడ్ మండల పరిధిలోని ప్యారారం గ్రామంలో ఎస్పీ రోహిణి ప్రియదర్శిని చేతుల మీదుగా హైదరాబాద్‌కు చెందిన స్వర్ణ బంగారం ఇన్ఫ్రాడేవలపర్స్ హరిబాబు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను చేర్పాటు చేసుకోవాలని ఆమె సూచించారు. అనంతరం రేగోడ్ పోలీస్ స్టేషన్ చేరుకొని మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారులు హెల్మెట్, కారు సీటు బెల్ట్‌పెట్టుకోవాలని సూచించారు. అదే విధంగా, సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి అని ఎస్పీ రోహిణి ప్రజలకు సూచించారు. ఎస్పీ వెంట మెదక్ డిఎస్పీ సైదులు, రేగోడ్ ఎస్ఐ సత్యనారాయణ, రేగోడ్ పిఎస్ పోలీస్ సిబ్బంది, సర్పంచ్ పూలమ్మ, ఉపసర్పంచ్ ముప్పారం పోచమ్మ, నర్సింగ్‌రావు, యువత సంతోష్, సంజీవులు, రఘునాత్, బేత గౌడ్, వార్డు మెంబర్లు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మారెడ్డి ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి

**నర్సాపూర్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** లక్ష్మారెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునితాలక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం ఆమె భర్త లక్ష్మారెడ్డి 60వ జయంతి సందర్భంగా నర్సాపూర్ పట్టణంలోని లైన్స్‌క్లబ్‌లో ఉన్న లక్ష్మారెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ నాయిముద్దీన్, పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, మన్సూర్ శశిధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేష్, సురారం నరసింహులు, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జిందా షా మదార్ దర్గా

### పదవ వార్షికోత్సవ వేడుకలు

**గుమ్మడిదల, డిసెంబర్ 23, ప్రభాతవార్త:**

రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. గుమ్మడిదల మండలం బొంతపల్లి గ్రామ పరిధిలోని జిందా షా మదార్ దర్గా పదవ వార్షికోత్సవాల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి కెసిఆర్ పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో మెరుగైన అవకాశాల కోసం రిజర్వేషన్లు పెంచడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ కుమార్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విజయభాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు షేక్ హుస్సేన్, మైనార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## దోపిడీకి పాల్పడిన వ్యక్తి అరెస్ట్

**హుస్నాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త :** రెండు రోజుల క్రితం హుస్నాబాద్ మండలం జిల్లలగడ్డ గ్రామ వద్ద బైక్‌పై లిఫ్టు ఇస్తానని చెప్పి పోతారం(ఎస్) గ్రామశివారులో ఆమెపై దాడిజరిపి గాయపరిచిన దుండగుడు యువతి బ్యాగ్‌తోపాటు మొబైల్‌ను దొంగతనం చేసిన ఘటనలో నిందితుడు కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం జంగపల్లి గ్రామానికి చెందిన ఇరుమళ్ళ అనిల్ ప్రస్తుతం మేడ్చల్ జిల్లా కాప్రాలోని బాలాజినగర్‌లో నివాసముంటున్న ఇతడిని శుక్రవారం హుస్నాబాద్‌లో అరెస్ట్ చేసినట్లు హుస్నాబాద్ సిఐ ఎర్రల కిరణ్ చెప్పారు.

# వాటికి లక్ష్మారెడ్డికి ఘన నివాళులు

**మెదక్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:**

శివ్వంపేట మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం జెడ్పీటీసీ వాటికి లక్ష్మారెడ్డి 60వ జయంతి వేడుకలను అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం గోమారం గ్రామంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలలో రాష్ట్ర మహిళ కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి లక్ష్మారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా ఎంపీపీ కార్యాలయంలో ఉన్న లక్ష్మారెడ్డి విగ్రహం ముందు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని లక్ష్మారెడ్డి అమర్‌హై అంటూ నివాళులర్పించారు. విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. స్వర్గీయ లక్ష్మారెడ్డి స్మారకార్థం నర్సాపూర్ పట్టణ శివారులో బీవీఆర్ ఐటి కళాశాల క్రీడా మైదానంలో వాలీబాల్ క్రీడోత్సవాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. జయంతి వేడుకలకు హాజరైన వారికీ సునీతాలక్ష్మారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వై. రమణాగౌడ్, మండల కోఆప్షన్ సభ్యులు లాయక్, సర్పంచులు బాబూరావు, గైనిబైటి శ్రీనివాస్‌గౌడ్, కన్నారం దుర్గేష్, రాజు నాయక్, ఎంపీటీసీ సభ్యులు ఆకుల ఇందిరా శ్రీనివాస్, మర్రి సత్తిరెడ్డి,నర్సింహారెడ్డి, టీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు పెద్దపట్లోళ్ల సుధీర్‌రెడ్డి, నాయకులు వాకిటి హనుమంత్‌రెడ్డి, జంగిరెడ్డి వీరారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, వాకిటి మహిపాల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శివలింగం, చెన్నాపూర్ ప్రభాకర్‌రెడ్డి, మర్రి మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న సునీతా లక్ష్మారెడ్డి తదితరులు

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**కొల్చారం, డిసెంబర్23 ప్రభాతవార్త:** ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మల్లారెడ్డి హాస్పిటల్ డాక్టర్ హరికృష్ణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామంలో మల్లారెడ్డి హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. హరికృష్ణ ఆధ్వర్యంలో ప్రజలకు బీపీ, షుగర్, మోకాళ్ల నొప్పులు, ఎర్నియా తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గ్రామానికి చెందిన 150 మందికి పరీక్షలు నిర్వహించగా, అందులో 37 మందిని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని సూరారం మల్లారెడ్డి హాస్పిటల్‌కు రెఫర్ చేసినట్లు డాక్టర్ హరికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి శివ్వప్పగారి మాధవి శ్రీశైలం, అంజయ్య, మల్లేశం, మల్లారెడ్డి హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేవుని ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

### ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి

**కొల్చారం, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** దేవుని ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని రంగంపేట గ్రామ శివారులోని మదనానంద సరస్వతి స్వామి ఆశ్రమంలో ధనుర్మాసం పురస్కరించుకొని రెండు రోజులుగా శ్రీకృష్ణానంద ఆరాధన ఉత్సవాలు పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఈ కార్యక్రమానికి వారు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి ఆశీస్సులు తీసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డిలను వేద మంత్రోచ్చరణల మధ్య పండితులు శాలువాలతో సత్కరించి ఆశీర్వదించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మేఘమాల సంతోష్, ఎంపీపీ కోరబోయిన మంజుల కాశీనాథ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాంపల్లి గౌరీశంకర్‌గుప్త, మాజీ జెడ్పీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు కోనాపూర్ సంతోష్‌రావు, వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బండి రమేష్, శివ్వప్పగారి శ్రీశైలం, బీఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీధర్‌గుప్త, శివ్వంపేట ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, కొమ్ముల రవీందర్‌గౌడ్, బచ్చన్‌గారి సత్యాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలి : ఏవో

**కొల్చారం, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** 2022-23 యాసంగికి సంబంధించి ఈనెల 20 లోపు పట్టాదార్ పాసు పుస్తకాలు కలిగినవారు రైతుబంధు పొందుటకు అర్హులని మండల వ్యవసాయాధికారి శ్వేత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని తెలపారు. కొత్తగా పట్టాదార్ పాస్ పుస్తకాలు కలిగిన వారు జనవరి 7లోగా దరఖాస్తుతోపాటు భూమి పాస్‌బుక్ జిరాక్స్ లేదా తహశీల్దార్ డిజిటల్ సంతకం అయిన డీఎస్ పేపర్, ఆధార్ కార్డు జిరాక్స్, సేవింగ్స్ ఖాతా బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్ వంటి వివరాలను వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారికి అందజేయాలని ఆమె సూచించారు. కాగా అంతకుముందు రైతుబంధు వచ్చి విస్తీర్ణంలో మార్పులు, చేర్పులు అయినవారు డాక్యుమెంట్స్‌ను తిరిగి ఇవ్వాల్సిన అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు. రైతుబంధుకు సంబంధించిన డబ్బులు క్రాప్ లోన్ ఖాతాలో పడినా, బ్యాంక్ ఖాతా క్లోజ్ అయినా కొత్తగా సేవింగ్స్ బ్యాంక్ ఖాతా తెరిచిన వివరాలను వ్యవసాయ విస్తీర్ణ అధికారికి అందజేసి ఖాతా వివరాలను మార్చుకోవాలని ఆమె సూచించారు. ఖాతాలు మార్చుకునే అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## కొత్త పట్టాదారులు రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలి

**నిజాంపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** మండలవ్యాప్తంగా ఉన్న కొత్త పట్టాదారులు అనగా 20 డిసెంబర్ 2022 వరకు కొత్తగా పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు, ఆన్‌లైన్ ధరణిలో డీఎస్ అయిన వారు ఒక్కసారి కూడా రైతుబంధుకి దరఖాస్తు చేసుకోనివారు ప్రస్తుత యాసంగి రైతుబంధు పథకానికి రైతులు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయాధికారి సతీష్ విజ్ఞప్తి చేశారు. నిజాంపేట మండల వ్యాప్తంగా 10422 మంది రైతులు రైతుబంధు పథకానికి అర్హులుగా ఉండగా దానిలో కొత్త పట్టాదార్లు 445, పాతపట్టాదార్లు అనగా ఇంతకుముందు సీజన్లో బ్యాంకుఖాతా ఇవ్వనివారు 154 మంది రైతులు ఉన్నారని తెలిపారు. గడిచిన వానాకాలంలో బ్యాంక్‌పాస్ బుక్ జిరాక్స్ ఇచ్చి, రైతుబంధు వచ్చి ఉన్న రైతులు మళ్లీ ధరఖాస్తు ఇవ్వాల్సిన అవసరం లేదని తెలిపారు. కాగా దరఖాస్తు ఫారం, భూమి పాస్‌బుక్ జిరాక్స్ లేదా తహశీల్దార్ డిజిటల్ సంతకం అయిన డీఎస్ పేపర్, ఆధార్‌కార్డు జిరాక్స్, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్(సేవింగ్ ఖాతా)లతో కూడిన డాక్యుమెంట్స్ కావాలన్నారు.

## అధికార పార్టీ ధర్నాలు చేయడం సిగ్గుచేటు



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండన్ సురేందర్‌గౌడ్

**మెదక్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** అధికార పార్టీ ధర్నాలు చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండన్ సురేందర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మెదక్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులకు బేడీలు వేసి జైళ్లకు పంపిన చరిత్ర టీఆర్ఎస్ పార్టీది అని, ప్రతిపక్షాలను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బీజేపీ, టీఆర్ఎస్ పార్టీలు రెండూ దొందు దొందే అన్నారు. రోడ్డుపై ఆందోళన చేసే వారిపై చర్యలు తీసుకోవాలని, లేకుంటే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హఫీజ్, అఖిల పక్ష నేతలు అఫ్జల్, దమ్ము యాదగిరి, అయితారం నర్సింలు, అశోక్‌రెడ్డి, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## మహా ధర్నాకు తరలిన బిఆర్ఎస్ నాయకులు

**కొల్చారం, డిసెంబర్23 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా శుక్రవారం జిల్లా కేంద్రం మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమానికి కొల్చారం మండలం నుండి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. రైతు కల్లాల నిర్మాణం కోసం వినియోగించిన 150 కోట్లను కేంద్ర ప్రభుత్వం వెనక్కి ఇవ్వమనడం అనైతికమని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని అనేక సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నారన్నారు. తరలి వెళ్లిన వారిలో సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, ఎంపీపీ, జెడ్పీటీసీ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను సన్మానించిన ప్రజ్ఞాపూర్ గౌడ సంఘం నాయకులు

**గజ్వేల్, డిసెంబర్ 23 (ప్రభాతవార్త):** రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రజ్ఞాపూర్ హరిత రెస్టారెంట్ వద్దకు రాగా స్థానిక గౌడ సంఘం నాయకులు మంత్రికి స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో ప్రజ్ఞాపూర్‌కు చెందిన పిఎసిఎస్ డైరెక్టర్ మల్లేశంగౌడ్, మామిడి సురేష్‌గౌడ్, మామిడి రమేష్‌గౌడ్, కొలిశాల వెంకటయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, ఉప్పలయ్యగౌడ్, హరికృష్ణగౌడ్, సత్తయ్యగౌడ్, వరప్రసాద్‌గౌడ్‌లు తదితరులు ఉన్నారు.



మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో ప్రజ్ఞాపూర్ గౌడ సంఘం నాయకులు



మహాధర్నాలో పాల్గొన్న మర్కుక్ ప్రజాప్రతినిధులు

## రైతు మహాధర్నాలో పాల్గొన్న ఎంపిపి, బిఆర్ఎస్ నేతలు

**మర్కుక్, డిసెంబర్ 23 (ప్రభాతవార్త):** జిల్లా కేంద్రంలో నిర్వహించిన రైతు మహాధర్నాలో ఎంపిపి పాండుగౌడ్, జెడ్పిటిసి మంగమ్మరాంచంద్రం, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్ణాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం కెసిఆర్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ఏర్పాటుచేసి అమలు చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం కావాలని బురదజల్లే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. రాబోయే రోజుల్లో ఇటు రాష్ట్రం అటు కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీయే అధికారంలోకి రావడం, రైతుల అభివృద్ధికి శ్రీకారం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ బాల్‌రాజు, ఎంపిటిసి గోలి నరేందర్, సర్పంచ్ భాస్కర్, స్వరూపమల్లేశ్, భాగ్యబిక్షపతి, మాధవిరాజిరెడ్డి, నాగరాజు, నర్సింలు, ప్రసన్నసుధాకర్‌రెడ్డి, నాయకులు పిట్ల సత్యనారాయణ, కృష్ణాగౌడ్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రసమయి క్షమాపణలు చెప్పాలి

**బిజెపి నాయకుల డిమాండ్**



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**బెజ్జంకి, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యాలకు వెంటనే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని బిజెపి రాష్ట్ర నాయకులు సొల్ల అంజయ్ వర్మ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో శుక్రవారం మండల పార్టీ అధ్యక్షులు దోనె అశోక్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టిసారించాలని, నియోజకవర్గంలో ప్రజలు ఎన్నో సమస్యలపై ఇబ్బందులు పడుతున్న పట్టించుకోవడం లేదన్నారు. బిజెపికి రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక బండి సంజయ్‌పై అర్థం,పర్థం లేకుండా అనుచిత వ్యాఖ్యాలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. రసమయి బాలకిషన్ చేసిన అనుచిత వ్యాఖ్యాలు వెంటనే వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని లేదంటే రాబోయే రోజుల్లో గుణపాఠం తప్పదన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు ముష్కే మహేందర్, శానగొండ శ్రీనివాస్, బండిపల్లి సత్యనారాయణ, లోకటి రవి, వద్లూరి నూనె అంజనేయులు, అయప్పస్వామి, ఇస్కిల్లా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటివద్దే రిజిస్ట్రేషన్ చేసిన ఇన్‌చార్జి తహసీల్దార్



ఇంటి వద్దనే రిజిస్ట్రేషన్ చేస్తున్న రెవెన్యూ అధికారులు

**కోహెడ, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వరికోలు గ్రామానికి చెందిన దాడి కమల భర్త కొమురయ్య, పాటి సాయబు తండ్రి రామయ్యలు అదే గ్రామానికి సంబంధించిన సర్వే నంబరు 464అ1/4 వి.30 గుంటల భూమిని పట్టా చేసుకోవడానికి ధరణిలో రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకున్నారు. ఈ క్రమంలో పాటి సాయబు తండ్రి రామయ్య వయోభారంతో మంచాన ఉండడంతో తహశీల్దార్ కార్యాలయానికి వచ్చి రిజిస్ట్రేషన్ చేయడానికి వీలు కాలేదు. దీంతో రిజిస్ట్రేషన్ అమ్మకం దారు ఇంటి వద్దనే చేయాలని ఇంచార్జి తహశీల్దార్ బండి రమేష్‌బాబును కోరగానే వెంటనే మానవతా దృక్పథంతో స్పందించి సాయబు ఇంటి వద్దకు వెళ్లి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. ఇంటి వద్దకు వచ్చి రిజి స్ట్రేషన్ చేసిన ఇంచార్జి తహశీల్దార్‌కు రిజిస్ట్రేషన్ దారుడు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ధరణి అపరేటర్ హరీష్‌కుమార్, మాజీ సర్పంచ్ గోగుల రామస్వామి, స్థానికులు సంధి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోహెడలో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ ప్రారంభం

**కోహెడ, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో న్యాక్,భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి ఆధ్వర్యంలో మూడు నెలలపాటు ఉచితంగా ఇచ్చే కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం సర్పంచ్ పెర్యాల నవ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కుట్టు శిక్షణ మహిళ ఆర్థికాభివృద్ధికి ఎంతో మేలు చేస్తుందన్నారు. శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పెర్యాల దేవేందర్ రావు, న్యాక్ అసిస్టెంట్ రాము, ఇంచార్జి లక్ష్మీ నరసింహులు, వనిత, బాల నర్సు, కార్యదర్శి రఫీ, వార్డు సభ్యులు వేల్పుల వెంకటస్వామి, రాగటి బాబు, ముంజ అశ్విని తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడపవద్దు : ఎస్ఐ

**ములుగు, డిసెంబర్ 23 (ప్రభాతవార్త):** మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ములుగు ఎస్ఐ రంగ కృష్ణ వాహనదారులకు సూచించారు. ఇటీవల వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న క్రమంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 12 మందిపై కేసు నమోదుచేసి గజ్వేల్ కోర్టులో హాజరుపర్చగా అడిషనల్ జూనియర్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ వి.ప్రియాంక విచారణ జరిపి 12మందికి రూ.30వేల జరిమానా విధించినట్లు తెలిపారు.

## రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్రం

**-ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి**

**గజ్వేల్, డిసెంబర్ 23 (ప్రభాతవార్త):** కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి విమర్శించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరైందికాదని,పొలాల్లో కల్లాలు కడితే వద్దనడం విడ్డూరంగా ఉందన్నారు. రైతులపై కపటప్రేమ చూపిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ది చెప్తామని హెచ్చరించారు. రాష్ట్ర అభివృద్ధి చూసి ఓర్వలేక కేంద్ర ప్రభుత్వం విమర్శలు చేస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వ హయాంలో గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరుగుతున్నా చడీచప్పుడు లేకుండా మోడి పాలన సాగిస్తున్నారన్నారు. ఉపాధిహామీ కింద పనిచేసే ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు ఇవ్వక ఉపాధిహామీ నిధులను కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి విడుదల చేయకపోవడం సిగ్గుచేటన్నారు. సిఎం కెసిఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా ఉంచారని, రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే దేశంలో సైతం ప్రవేశపెట్టి దేశాన్ని అభివృద్ధి పథంలో దూసుకెళ్ళేలా చేసే శక్తి కెసిఆర్‌కే ఉందన్నారు. శుక్రవారం సిద్దిపేట పట్టణంలో నిర్వహించిన ఆర్డీఓ కార్యాలయ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, ఆత్మ కమిటీ డైరెక్టర్లు ఎల్ల వెంకటేషం, లక్ష్మణ్, శివకుమార్ పాల్గొన్నారు.



సిద్దిపేట ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న కృష్ణారెడ్డి

# ఘనంగా జాతీయ రైతు దినోత్సవం



తిమ్మాపూర్‌లో రైతు దినోత్సవాన్ని నిర్వహించిన దృశ్యం



సిద్దిపేటలో విద్యార్థులు...

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని శ్రీశుభోదయ స్కూల్‌లో శుక్రవారం జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే స్వయంగా రైతు వేషధారణలో పాఠశాలకు వచ్చారు. అనంతరం రైతుల దినచర్య, పంటలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. వివిధ రకాల కూరగాయాలు, పంట్లు తీసుకవచ్చి రైతులు ఏవిధంగా వ్యవసాయం చేస్తారో తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ ప్రాజెక్టును చేశారు. విద్యార్థుల రైతు వేషధారణలు చూపరులను ఎంతగానో అకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుజాతప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### మిరుదొడ్డిలో...

మండల పరిధిలోని లింగుపల్లిలో జాతీయ రైతు దినోత్సవాన్ని కేరింగ్ సిటిజేన్స్, కలెక్టివ్, నేలమ్మా మహిళ రైతుల పరస్పర సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రైతులను ఆదుకోవాల్సిన అవసరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఎంతైనా ఉందన్నారు. రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. కార్యక్రమంలో సీసీసీ జిల్లా అధ్యక్షులు అందె ప్రవీణ్, నేలమ్మా మహిళ రైతుల సంఘం అధ్యక్షురాలు బాలమణి, బేబీ, అమృత, శ్వేత, సుజాత, ప్రసన్న పాల్గొన్నారు.

### తిమ్మాపూర్‌లో...

**జగదేవ్‌పూర్, డిసెంబర్ 23 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో శుక్రవారం దేశ్‌పాండే ఫౌండేషన్ బిసిఐ ప్రాజెక్టు ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా రైతులతో సమావేశం నిర్వహించి రైతు దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను, రైతులు పడుతున్న కష్టాలను వివరించి వ్యవసాయంలో వస్తున్న విప్లవాత్మకమైన మార్పులకు అనుగుణంగా రైతులు మారాలని, వ్యవసాయాన్ని ఒక వ్యాపారంగా చూస్తూ ఉత్తమ పద్ధతులు పాటించి అధిక దిగుబడులు పొందాలన్నారు. బిసిఐ ప్రాజెక్టు ద్వారా పురుగుమందులు వాడకుండా పంటలను పండించిన రైతులను అభినందించి వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తలకొక్కుల లక్ష్మీరమేష్, ఉపసర్పంచ్, వివిధ గ్రామాల రైతులు, దేశ్‌పాండే ఫౌండేషన్ బిసిఐ ప్రాజెక్టు మేనేజర్ రాజేందర్, కో-ఆర్డినేటర్ శ్రీకాంత్, ఫీల్డ్ ఫెసిలిటేటర్స్ బరిగె గణేష్, దుబాషి రమేష్, రాము, కర్ణాకర్, వంశీ, గణేష్, కర్ణాకర్, రాజు, రైతులు కనకయ్య, దండు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యం

**డిసిసి ఒబిసి సెల్ చైర్మన్ సూర్యచంద్రవర్మ**



సీతబాలుకి నియామకం పత్రాన్ని అందిస్తున్న సూర్యచంద్రవర్మ

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** జిల్లాలో డిసిసి ఒబిసి సెల్‌ను మరింత పటిష్టం చేయడంతో పాటు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని డిసిసి ఒబిసి సెల్ చైర్మన్ డాక్టర లక్కరసు సూర్యచంద్రవర్మ పిలుపునిచ్చారు. డిసిసి ఒబిసి సెల్ కార్యదర్శిగా సిద్దిపేట పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు సీతబాలును నియమించి శుక్రవారం నియామకం పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు. బడుగు బలహీన వర్గాల యువ నాయకులు టిపిసిసి ఒబిసి సెల్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి నాయకత్వంలో పార్టీని ఇటు జిల్లాలో అటు రాష్ట్రంలో మరింత పటిష్టం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుదామన్నారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా నిలుస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై పార్టీ అధిష్టానం ఇచ్చే ప్రతి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేద్దామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లడమే కార్యకర్తల లక్ష్యమన్నారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా ముందుకు సాగుదామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కలిమొద్దీన్, జంగోని శ్రీనివాస్‌గౌడ్, షాబుద్దీన్, మున్నా, బంక చిరంజీవి, బైరి సాయి, రాకేష్‌యాదవ్ పాల్గొన్నారు.

## నర్సింలును పరామర్శించిన ఎంపి

**మిరుదొడ్డి, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మల్లుపల్లికి చెందిన గొట్టం నర్సింలు అనారోగ్యంతో సిద్దిపేట లోహిత్‌సాయి అసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఎంపి ప్రభాకర్‌రెడ్డి బుధవారం అసుపత్రికి వెళ్లి నర్సింలును పరామర్శించి అరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అయన వెంట డిసిసిబి డైరెక్టర్ బక్కి వెంకటయ్య, మండల పార్టీ అధ్యక్షులు తోట అంజిరెడ్డి, అత్మకమిటీ చైర్మన్ భాస్కరాచారి, నాయకులు పంజాల శ్రీనివాస్‌గౌడ్, భూపతి, లింగాల వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

## క్రైస్తవులను మైనార్టీలుగా గుర్తించిన ఘనత కాంగ్రెస్‌దే

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** క్రైస్తవులను మైనార్టీలుగా గుర్తించిన ఘనత కాంగ్రెస్ దేనని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి. ఇమామ్(అత్తు) అన్నారు. గురువారం రాత్రి జిల్లా కేంద్రంలోని సీఎస్ఐ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో చర్చి ఫాస్టర్ అంటోనితోకలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మతాలు ఎన్ని అయినా భావం ఒకటేనని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే క్రైస్తవులకు తగు న్యాయం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని క్రైస్తవులు ఏసుప్రభువును ప్రార్థించాలన్నారు. బిజెపి ప్రభుత్వానికి బుద్దిచెప్పె రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు క్రైస్తవులకు ఒరగబెట్టిందేమిలేదన్నారు. అనంతరం ఫాస్టర్ అంటోని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా ఫాస్టర్‌ను అత్తు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సయ్యద్ అతీక్, ఫయాజ్, రాజ్వీర్, గయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



క్రిస్మస్ సంబురాలు



క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న వంటేరు

**గజ్వేల్, డిసెంబర్ 23 (ప్రభాతవార్త):** బిఆర్ఎస్‌కెవి ఆటో యూనియన్ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ అధ్యక్షుడు అంతని ఆసా,నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ దయాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పాల్గొని కేక్ కట్‌చేసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ అన్ని కులాలు, మతాలను గౌరవిస్తున్నారని, గజ్వేల్ పట్టణంలో క్రైస్తవుల కోసం ఆత్మగౌరవ భవనాన్ని నిర్మించినట్లు పేర్కొన్నారు. ఎక్కడా లేనివిధంగా గజ్వేల్ పట్టణంలో రూ.2 కోట్ల నిధులతో క్రిస్టియన్ భవనాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పట్టణంలో అన్ని కులాలకు సిఎం కెసిఆర్ కమ్యూనిటీ హాళ్ళు, ఫంక్షన్‌హాల్‌లు ఏర్పాటు చేశారని, సిఎం కెసిఆర్‌కు ఎల్లప్పుడూ రుణపడి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌కెవి మండల ప్రధాన కార్యదర్శి నర్సింలుగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నీలకంఠం శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు కరీం, స్థానిక కౌన్సిలర్ సమీర్, యూత్ అధ్యక్షుడు స్వామి, మహిళా జనరల్ సెక్రటరీ రజియాబేగం, ఆటో డ్రైవర్లు రాములు, కృష్ణ, ఆంజనేయులు, అభిలాష్, జీవన్, ఖాజా, మున్వర్, కిషన్, నర్సింహ్మాచారి, హైమద్, విజయ్ కుమార్, బిఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షుడు స్వామిచారి పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నంగునూర్, డిసెంబర్ 23, ప్రభాతవార్త : మండల పరిధిలోని జెపి తండ గ్రామం పిట్టల గుడిసెలు కాలనీలో అనారోగ్యంతో మృతి చెందిన పిట్టల ధర్మయ్య తండ్రి రాజమల్లయ్య శుక్రవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం మంత్రి హరీష్‌రావు దృష్టికి వెళ్లడంతో రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరడంతో సర్పంచ్ బిక్షపతినాయక్ బాధిత కుటుంబీకులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ సాగుతో లాభాలు

**మర్కుక్, డిసెంబర్ 23 (ప్రభాతవార్త):** ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న ఆయిల్‌ఫామ్ సాగును రైతులు సద్వినియోగం చేసుకొని లాభాలు పొందాలని మండల వ్యవసాయాధికారి నాగేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని సిఎం దత్తత గ్రామం ఎర్రవల్లిలో రైతు కిష్టారెడ్డి ఆయిల్‌ఫామ్ సాగును ఆయిల్‌ఫెడ్ అధికారి విజయ్‌తో కలిసి ఏఓ నాగేందర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంప్రదాయ నూనెగింజల కన్నా ఆయిల్‌ఫామ్ పంట నూనె దిగుబడి 4 నుండి 5 రెట్లు అధికంగా ఉంటుంది, మొక్కలు నాటిన నాలుగు సంవత్సరాల నుండి కాపు మొదలై 30 సంవత్సరాల వరకు నిరంతర దిగుబడి, ఆదాయం పొందవచ్చని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని రైతులు సద్వినియోగం చేసుకొని సాగుకు మొగ్గు చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి విష్ణు, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

## క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

**ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి**

**నర్సాపూర్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** ఈ నెల 19 నుండి స్వర్గీయ వాకిటి లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నర్సాపూర్‌లోని బివిఆర్ఐటి కళాశాలలో 5 రోజుల పాటు నియోజకవర్గస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను నిర్వహించారు. టోర్నమెంట్‌లో మొదటగా 118 టీమ్‌లు పాల్గొన్నాయి. శుక్రవారం చివరి రోజు వాలీబాల్ టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన నాలుగు జట్లకు నగదు బహుమతులు అందజేయడం జరిగింది. ముగింపు సమావేశంలో ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళ కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి, శేరి సుభాష్‌రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్‌లు పాల్గొని విజేతలకు నగదు బహుమతులు, మెమోంటోలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. స్వర్గీయ వాకిటి లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌లో గ్రామస్థాయి క్రీడాకారులకు మంచి గుర్తింపు వచ్చిందన్నారు. టోర్నమెంట్ పోటీల్లో ప్రథమ స్థానంలో శివ్వంపేట మండలం గుండ్లపల్లి గ్రామ జట్టు నిలువగా ద్వితీయ స్థానంలో హత్నూర మండలం కాసాలగ్రామం, తృతీయ స్థానంలో కౌడిపల్లి మండలం తునికి గ్రామానికి రాగా నాలుగో స్థానంలో శివ్వంపేట మండలంల కొంతాన్‌పల్లిగ్రామం జట్లు విజేతలుగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, జడ్పిటీసి బాబ్యానాయక్, పిఎసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, మున్సిపల్ కమీషనర్ వెంకట్‌గోపాల్, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ ఫైడి శ్రీధర్‌గుప్త, నర్సాపూర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జితేందర్‌రెడ్డి, మాజీ ఎంపిపి లలితనర్సింగ్ నాయక్, టిఆర్ఎస్ యువ నాయకులు లకావత్ రమేశ్‌నాయక్, సత్యం గౌడ్, శివశంకర్‌రావు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, ఎంపిటిసీలు జడ్పిటీసీలు సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని సన్మానించిన సర్పంచ్‌లు

**నర్సాపూర్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** మడలంలోని గ్రామాలకు, గిరిజన తండాలకు బిటిరోడ్లు, సిసి రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు కాగా మండలంలోని 9 గ్రామ పంచాయతీలకు నూతనంగా గ్రామ పంచాయతీ భవననిర్మాణాలకు నిధులు మంజూరు చేసినందులకుగాను ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి ని మండలంలోని సర్పంచ్‌లందరు ఘనంగా శాలూవాలతో, పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేయాలని సర్పంచ్‌లు కోరారు. ఈకార్యక్రమంలోఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డితో పాటు ఎంపిపి జ్యోతిసురేశ్‌నాయక్, ఎంపిపి ఉపాధ్యక్షులు వెంకటనర్సింగరావు, ఎంపిడిఓ మార్టిన్ లూథర్. పిఆర్ డిఈ రాధిక, పిఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, ఎంఈఓ బుచ్యానాయక్, పిఆర్ ఏఈ స్వామిదాస్, ఆర్ఐ శరీప్, ఎంపిటిసీలు ఆంజేఏయులుగౌడ్, శ్రీనివాస్‌గుప్త,సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు జితేందర్‌రెడ్డి, గాలి శ్రీరాములు, వెంకటలక్ష్మి, శ్రీశైలం, శ్యామల లక్ష్మణ్‌గౌడ్, సామ్యానాయక్, లింగాపూర్ సర్పంచ్ అశోక్, విజయబాస్కర్‌రాజు, సేనాధిపతి,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో మల్లికార్జునస్వామిని దర్శించుకున్న బిజెపి నాయకులు

**నర్సాపూర్, డిసెంబర్ 23.ప్రభాతవార్త:.** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావాలని అదేవిదంగా నర్సాపూర్ నియోజకవర్గంలో బిజెపి జెండా ను ఎగురవేయాలని కోరుకుంటు నర్సాపూర్ నియోజకవర్గ అన్ని మండలాల బిజెపి పార్టీ అధ్యక్షులు శ్రీశైలం కు వెళ్లి ఆ మల్లిఖార్జునస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి బిజెపి పార్టీ అధికారంలోకి తీసుకునావాలని వారు శ్రీ మల్లికార్జునస్వామిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, మండల బిజెపి అధ్యక్షులు నర్సింగరావునాయక్, శివ్వంపేట అధ్యక్షులు నల్ల రవిగౌడ్, చిలిపిచెడ్ అధ్యక్షులు దశరథ, హత్నూర అధ్యక్షులు నాగప్రభుగౌడ్, కొల్చారం అధ్యక్షులు దయాకర్‌గౌడ్, కౌడిపల్లి అధ్యక్షులు రాకేశ్, వెల్దుర్తి అధ్యక్షులు నర్సింలు, మాసాయిపేట బిజెపి మండల అధ్యక్షులు వేణు తదితరులు కలిసి శ్రీశైలం కు వెళ్లినవారిలో ఉన్నారు. ఈసందర్భంగా వారు తెలంగాణాలో బిజెపి పార్టీ అధికారంలోకి రావాలని వారు శ్రీ మల్లికార్జునస్వామిని మొక్కుకున్నారు.


**PUBLIC NOTICE**

**TO WHOM SO EVER IT MAY CONCERN**

It is stated that my clients **Mareddy Anji Reddy,** S/o. Late Mareddy Malla Reddy, Age: 56 Years, Occ: Retd Pvt Employee, R/o. Plot No.55,P.P.B Colony, Old Safilguda, Neredmet, Hyderabad, Telangana-500056, **2. Mareddy Narsimha Reddy,** S/o. Late Mareddy Malla Reddy, Age: 54 Years, Occ: Lic Agent, R/o. 9-108/2, Ramnagar, Praveena Agencies, Teegalpahad, Mancherial, Naspur, Telangana, 504302, has filed partition suit vide O.S No 1128 of 2022 in respect of All that the part and parcel the House land (previously old house)vide H.No Old 3-77 New 4-07 a total land admeasuring 431.32 square yards consisting of two blocks divided by 13 feet road situated at Irikod Village, Siddipet Mandal, Siddipet District (hereinafter called Suit Schedule Property), and bounded by: **Item No.1** consisting of 153.32 Sq yards i.e., 128.19 Sq.mts, **North :** Open Place of B. Rangaiah,**South**:House of Mareddy Madhava Reddy, **East**: Houses of Mareddy Madhava Reddy, Jagga Reddy, Bhaskar Reddy, **West**: 13 Feet Road. **Item No.2** consisting of 278 Sq yards i.e., 232.43 Sq.mts, **North**: Open Place of Mareddy Narayana Reddy, **South**: House of Mareddy Venkat reddy & Balamalla Reddy, **East**: 13 Feet Road, **West**: Open Place of Mareddy Narayana Reddy. My clients also file applications vide No.I.A 125 of 2022 and I.A. 126 of 2022 for the relief of Not to alienate and not to interfere respectively and the Hon'ble court has granted interim orders of not to alienate and Not to interfere in respective property mentioned above. This is to inform/warn/bring to the notice to whom so ever concern that the said property is under prohibited list and any transactions i.e., buying or selling in respect to the said property is illegal and will be prosecuted as per the law. Therefore my clients warn not to enter into any transactions in respect to the property mentioned above or will be held responsible for the costs and consequences arising thereof.

Sd/- **J. VAMSHI KRISHNA,**
**BURRA VAMSHI GOUD,** Advocates,
Off. : H.No 10-283/1/9/9,Vasanthapuri Colony, Malkajgiri, Hyderabad-500047.
Mob: 9966322376, 9701173100

**PUBLIC NOTICE**

The General public hereby informed that **Smt. NARSAMPALLY VASANTHA W/o Sri. NARSAMPALLY BABU,** aged about 44 years, Occ: House Wife, R/o. H.No.2-60, Baswapur Village, Mulugu Mandal, Siddipet District, Telangana State, has approached the Malkajgiri Branch, Shriram Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **Smt. NARSAMPALLY VASANTHA** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the ACC House No.2-60, admeasuring 242.22 Sq.yds., in forming part of Survey No. 19/^C/17/1/1, Situated at Baswapur Village & Grampanchayath, Mulugu Mandal, Siddipet District, Regn. Sub-Dist: Gajwel, Regn. Dist: Medak at Sangareddy, M.P.P. Mulugu, Z.P.P. Siddipet, Telangana State and Bounded by: North: Road, South: Plot of N. Sathyanarayana, East: Open Place of Vendor (Narsampally Babu), West: Road.

**Sd/- P. SRINIVASA RAO**
**Advocate**
Flat No.A-14, Ground Floor, Srinivasa Heights Apts, Adarshnagar, Uppal, Hyderabad-39. Cell: **9346666438**

**PUBLIC NOTICE**

The General Public hereby informed that to **MYAKALA SHAKUNTHALA W/o MYAKALA KISTAIAH,** aged about 47 years, Occ: House Wife, R/o H.No.8-3, Sheri, Yeldurthy Village and Mandal, Medak District., has approached the Shriram Finance Ltd., Medchal Branch, Hyderabad., by put her document by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections, Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned **MYAKALA SHAKUNTHALA W/o MYAKALA KISTAIAH,** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Open Place (After Dismatle of RCC Roof House) bearing G.P. House No.7-20/A, admeasuring area of 332.75 Sq.Yds, in Survey No. 465/A/2, Situated at with in limits of M.P. Sherilla, Yeldurthy Village & G.P., Yeldurthy Mandal, Medak District., and Bounded by: North: Open Place of M. Mallesh, South: Open Place of M. Sattamma, East: Open Place of S. Rangaiah, West: G.P. Road.

**Sd/- R. VENKATESHWAR RAO**
**Advocate**
# 5-3-29, Near Ramalayam Temple, Kukatpally, Hyderabad-72.
Cell: **9391093566, 8519985749.**

**PUBLIC NOTICE**

The General Public is hereby informed that our client M/s. Shriram Finance Limited, Nagaram Branch, Medchal-Malkajgiri District is dealing with financing business. In the course of business, Sri Mamidi Ramulu, S/o. Kishtaiah, aged about 43 years, Occupation: Labour, R/o. H.No.2-63, Gajwel Village and Mandal, Siddipet District has approached our client for trade finance and accepted to deposit his title deeds in the respect of the property SCHEDUE OF PROPERTY:- All that the Open Plot bearing No.22, in Survey No.114/A1/1, admeasuring an area of 118.14 square yards or its equivalent to 98.78 square meters, Situated at Gajwel Village and Grampanchayat, Gajwel Mandal, Siddipet District and bounded by:- North: 66" Road, South: Plot Nos.19 and 25, East: Plot No.21, West: Plot No.23, as security for the loan availed by him. If any person or persons having any claim or interest in the above property may approach the undersigned within seven days from the date of this publication or else our client will proceed with the transaction.

**M.VANAMA RAJU**
ADVOCATE,
HYDERABAD
**Mobile No.9963874156**

**PUBLIC NOTICE**

The General Public is hereby informed that our client M/s. Shriram Finance Limited, Nagaram Branch, Medchal-Malkajgiri District is dealing with financing business. In the course of business, Sri Sakatwala Bablu, S/o. Sakatwala Babulal, aged about 54 years, Occupation: Auto Driver, R/o. H.No.7-89/2, Dandupally H/o. Manoharabad Village, Toopran Mandal, Medak District, has approached our client for trade finance and accepted to deposit his title deeds in the respect of the property SCHEDUE OF PROPERTY:- All that the Open Plot bearing G.P.H.No.7-89/2, total admeasuring an area of 76.5 square yards or its equivalent to 63.96 square meters, Situated at Manoharabad Village, Toopran Mandal, Medak District and bounded by:-North: House of K Shekar, South: House of Radhamma and Ranga Rao, East: G.P. Road onwards House of Sharada Rajulu, West: Plot of Rajan, as security for the loan availed by him. If any person or persons having any claim or interest in the above property may approach the undersigned within seven days from the date of this publication or else our client will proceed with the transaction.

**M.VANAMA RAJU**
ADVOCATE,
HYDERABAD
**Mobile No.9963874156**

**PUBLIC NOTICE**

The General Public is hereby informed that our client M/s. Shriram Finance Limited, Nagaram Branch, Medchal-Malkajgiri District is dealing with financing business. In the course of business, Smt. Katikela Yadamma, W/o. Katikela Shanker, aged about 39 years, Occupation: Housewife, R/o. H.no.2-74, Venkataipally Village, Toopran Mandal, Medak District, has approached our client for trade finance and accepted to deposit her title deeds in the respect of the property SCHEDUE OF PROPERTY:- All that the Tiles Roof House bearing G.P.H.No.3-65, admeasuring total area of 188.0 square yards or equal to 157.18 square meters, plinth area of Ground Floor built up area 576.0 square feet, Situated at Venkataipally Village, Toopran Mandal, Medak District and bounded by:-North: House of Katikela Laxmi, South: C.C. Road, East: House of Katikela Laxmi, West: House of Katikela Bikshapathi, as security for the loan availed by her. If any person or persons having any claim or interest in the above property may approach the undersigned within seven days from the date of this publication or else our client will proceed with the transaction.

**M.VANAMA RAJU**
ADVOCATE,
HYDERABAD
**Mobile No.9963874156**

## ఎల్ఓసీ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే

**సిర్గాపూర్, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామానికి చెందిన బేగరి సాయిలుకు అత్యవసర చికిత్స ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఎల్ఓసీ చెక్కు రూ. 2,50,000 బాండ్‌ను ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు. సిర్గాపూర్ జడ్పీటీసీ రాఘు వరెడ్డి, సిర్గాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రావు తదితరులు ఉన్నారు.

## యాజమాన్య పద్ధతులు పాటిద్దాం.. అధిక దిగుబడుల సాధిద్దాం

**రాష్ట్ర చెరుకు పంట శాస్త్రవేత్త డాక్టర్ విజయ్‌కుమార్**



రైతులకు సూచనలు చేస్తున్న శాస్త్రవేత్త విజయ్‌కుమార్

**న్యాల్‌కల్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** పంటల సాగులో యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించడం తధ్యమని మండలంలోని బసంత్‌పూర్ గ్రామంలోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త, రాష్ట్ర చెరుకు పంట శాస్త్రవేత్త డాక్టర్ విజయ్‌కుమార్ సూచించారు. జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండలంలోని హద్నూర్ గ్రామంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో హద్నూర్ క్లస్టర్ పరిధిలోని గ్రామాలతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త విజయ్‌కుమార్ మాట్లాడుతూ చెరుకు పంట సాగులో రైతులు పాటించాల్సిన యాజమాన్య పద్ధతులు, క్షేత్ర స్థాయిలో కలుపు, తెగుళ్ల, చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. రైతులు లేవనెత్తిన పలు ప్రశ్నలకు విజయ్‌కుమార్ నివృతి పర్చారు. కార్యక్రమంలో ఏఇఓలు సాయిలు, సన్నిత్‌రెడ్డి హద్నూర్, రేజింతల్ గ్రామాల రైతులు డప్పూర్ సంగారెడ్డి, శంభోనోళ్ల గుండారెడ్డి, శఫియోద్దిన్, అశోక్‌రెడ్డి, రాజు, మోహన్, విజయకుమార్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి దుర్మరణం

**సంగారెడ్డి, డిసెంబరు 23, ప్రభాతవార్త:** గుర్తు తెలియని వాహనం ఢీకొన్న సంఘటనలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం పట్టణంలోని బైపాస్ రోడ్డులో చోటు చేసుకుంది. పట్టణ ఎస్ఐ కే శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం... బైపాస్ సమీపంలోని ఇంద్రప్రస్థ వెంచర్ వద్ద ఉదయం 5 గంటల ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వ్యక్తిని ఢీకొంది. ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి అక్కడికి అక్కడే మృతి చెందాడన్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి జహీరాబాద్ ఏరియా ఆస్పత్రి మార్చురీలో శవాన్ని భద్రపర్చినట్లు పేర్కొన్నారు. మృతదేహాన్ని గుర్తించిన వ్యక్తులు పట్టణ ఎస్ఐ 8712656763కి సమాచారం అందించాలని శ్రీకాంత్ వివరించారు.

## ఘనంగా పొలాల అమావాస్య



పొలాల వద్ద అమావాస్యను జరుపుకుంటున్న రైతులు

**నాగల్‌గిద్ద, డిసెంబరు 23, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం రైతులు పోలాల అమావాస్యను వ్యవసాయ పొలాల వద్ద ఘనంగా జరుపుకున్నారు. ఇండ్లలో వండుకున్న భోజనాన్ని (బజ్జికూర, జొన్న రొట్టెలు, తీపి పదార్థాలు) తీసుకుని తమ స్నేహితులతో కలిసి పొలాలకు చేరుకుని చినన గుడిసె వేసుకుని భూతల్లికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అక్కడే కలిసి కట్టుగా సామూహికంగా భోజనాలు చేశారు. మండలంలోని ముక్తాపూర్, కారాముంగి, కరస్‌గుత్తి, ఉట్‌పల్లి తదితర గ్రామాల్లో రైతులు అమావాస్య పర్వదినాన్ని పొలాల వద్ద జరుపుకున్నారు.

## పురుగుల మందు సేవించి యువకుడు మృతి

**అక్బర్‌పేటభూంపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** పురుగుల మందు త్రాగి యువకుడు మృతి చెందిన సంఘటన అక్బర్‌పేటభూంపల్లి మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో గురువారం జరిగింది. భూంపల్లి ఏఎస్ఐ బిక్యా నాయక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే గ్రామానికి చెందిన మేడిపల్లి సాయికృష్ణ(21) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ నెల 19న రాత్రి పురుగుల మందు తాగి పడుకున్నాడు. తెల్లావారు జామునా వాంతులు విరోచనాలు చేసుకొగా సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సాయికృష్ణ పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలిచడం జరిగింది. చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. మృతుని తండ్రి రామకృష్ణ ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ బిక్యా నాయక్ కేసు నమెదు చేశామన్నారు.

## పేదల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం: ఎమ్మెల్యే



ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి

**సంగారెడ్డి, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** రైతు వ్యతి రేక విధానాలకు నిరసనగా సంగారెడ్డి కలెక్టరేట్ కార్యా లయం ముందు నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపా ల్‌రెడ్డితో పాటు ప్రజా ప్రతినిధులు శుక్రవారం ధర్నా కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం. భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తుందని ఆయన బిజేపీ ప్రభుత్వంపై ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కల్లాలు నిర్మించుకునేందుకు ఆవకాశం ఇస్తే కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం అడ్డుకోవడం విడ్డూర మన్నారు. రైతులకు కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాల్సింది పోయి వ్యవసాయ రైతులకు వ్యవసాయ పంటలపై గిట్టుబాటు ధరలు కూడా కల్పించడం లేదని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో ధర్నా కార్యక్రమం నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఖేడ్ నియోజకవర్గంలోని భారస ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

### ఆన్‌లైన్‌లో ఆఫర్లు ప్రకటించిన రెడ్‌డాట్ సేల్

అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తోన్న రెడ్‌డాట్ సేల్‌తో ఈ పడుగ సీజన్‌ను మరింత అందంగా మార్చుకోండి. సోచ్‌స్టోర్ల వద్ద ఆన్‌లైన్లఒ ఈ అమ్మకాలు ప్రారంభమయ్యాయి. ఈ సేల్‌లో భాగాంగా ఆకర్షిణీయమైన రీతిలో 50 శాతం వరకు రాయితీని విస్తృత శ్రేణిలో చీరలు సల్వార్ సూ ట్లు కుర్తీలు టునిక్స్ డ్రెస్ మెటీరియల్స్‌పై పొందవచ్చు. వివాహ అండ్ పండుగల సీజన్ వచ్చింది. సోచ్‌రెడ్ డాట్ సేల్ ఇప్పుడు ప్రత్యేకమైన రాయితీలను సైతం అందిస్తుంది.

# మెరుగైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి

**మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి**



ప్రభుత్వ పాఠశాలల అదనపు గదుల నిర్మాణానికి శంఖుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**మెదక్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందకు ప్రభుత్వం కృషి చేస్తుం దని, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పా ఠశా లలను తీర్చిదిద్దుతున్నామని మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధి మల్లు పల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల అదనపు గదుల నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల కృషి వల్లే ప్రవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత విద్యను అందిస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలను మెరుగుపరిచేందుకు తగిన చర్యలు ప్రభుత్వం చేపట్టిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కూడ ఉన్నత విద్యను అందిస్తున్నామని తెలిపారు. గ్రామంలో ఎస్‌ఫ్‌సి నిధుల ద్వారా రూ.10లక్షల వ్యయంతో పాఠశాల అదనపు గదులతో పాటు, క్రీడా స్థలాన్ని కూడ ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయతీ మల్లుపల్లి పరిపాలనకు అనుకూలంగా గ్రామ పంచాయతీ భవనాన్ని కూడ త్వరలో మంజూరు చేస్తామని ఆమె హామి ఇచ్చారు. గ్రామానికి సీసీ రోడ్లు, మరుగుదోడ్లు,నీటీ కాలువల నిర్మాణానికి నిధుల మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు సర్పంచి లక్ష్మి వినతి పత్రం అందించారు. గ్రామానికి ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల ద్వారా రూ.10లక్షలను మంజూరు చేశామని, ఆ నిధులతో గ్రామంలోని సీసీ, మురికి కాలువల నిర్మాణ పనులను చేపట్టి మార్చి నెలలో పూర్తయ్యే విధంగా చర్యలను తీసుకుంటామని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పేదింటి వారికి ఇల్లు స్థలం ఉన్నా, అర్హులైన వారిని గుర్తించి ఇంటి నిర్మాణానికి రూ. 3లక్షల రుపాయలను త్వరలో మంజూరు చేయనున్నట్లు ఆమె తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 52వేల మందికి పైగా వివిధ రకాల పెన్షన్లను అందిస్తున్నామని వెల్లడించారు. పెండింగ్‌లో ఉన్న పెన్షన్లను సైతం పరిశిలించి అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భాగ్యలక్ష్మి రెడ్డి, భారస పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, ఎంపీడీవో గణేష్ రెడ్డి, సర్పంచులు రాజిరెడ్డి, సిద్ధిరాంరెడ్డి, దయానంద్ యాదవ్, సింగిల్ విండో ఛైర్మన్ అంజిరెడ్డి, మాజీ ఛైర్మన్ గోపాల్ రెడ్డి, నాయకులు కందుకూరి రవిందర్, చిట్కుల శంకరయ్య, శ్రీనివాస్, వివిధ గ్రామాల ఎంపీటీసీలు,సర్పంచులు పాల్గోన్నారు.

## పార్టీ అధ్యక్షుడిని విమర్శించడం హేయమైన చర్య

**టిడిపి జిల్లా ఇంచార్జి, జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్ రావు**

**మెదక్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయు డిపై మంత్రి హరిష్ రావు విమర్శించడం హేయమైన చర్య అని తెదెపా జిల్లా ఇంచార్జి, జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్ రావు అన్నారు. శుక్రవారం చిన్నశంకరంపేటలో నిర్వహించిన స్థానిక పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో శంఖారావం సభ విజయవంతం కావడంతో భారాస పార్టీ నాయకులు బయపడుతున్నారని అన్నారు. తెదెపా పార్టీకి రాష్టం లో పూర్వ వైభవం రావడం ఖాయం అని అన్నారు. 2009లో తెలుగుదేశం పార్టీతో పోత్తు పెట్టుకోని మనుగడ సాధించి, ఇప్పుడు చంద్రబాబు నాయుడిని విమర్శించడం సరికాదన్నారు. తెదెపా ప్రభుత్వ హాయంలో తెలంగాణ అభివృద్ధి చెందిందని, గత ఎన్నికల్లో సైతం కేసీఆర్ కూడ చంద్రబాబు నాయుడే అభివృ ద్ధికి నాంది వేశారని తెలిపినట్లు ఆయన గుర్తు చేశారు. భహిరంగ సభలో కూడ చంద్రబాబు నాయుడు ఎ పార్టీ గురించి విమర్శించ లేదని, ప్రజా ఆదరణ చూసి భారస నాయకులు ఓర్వలేక పోతు న్నారన్నారు. హైదరాబాదు రింగురోడ్డు, హైటెక్ సిటి, సైబరాబాదును నిర్మించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే అని అన్నారు. భారస నాయకులు అవినీతి కేసుల్లో కూరకపోయారని, వచ్చే ఎన్నికల్లో ప్రజలే వారికి గుణపాఠం చెబుతారని, రాష్టంలో తెదెపా పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## వజ్రోత్సవాలను విజయవంతం చేయండి

**మెదక్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:**

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, ఎస్టీయు రాష్ట్ర కార్యదర్శి కర్రె పోచయ్య అన్నారు. శుక్రవారం చిన్నశంకరంపేటలో ఆయన మాట్లాడుతూ ఆర్హత గల ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న డిఏ, బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నుండి ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎస్టీయు రాష్ట్ర పూర్వ అధ్యక్షులు బుజంగరావు పోటీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. డిసెంబర్ 24,25వ తేదిలలో హైదరబాదులోని వనస్థలిపురంలో ఉన్న ఎంవీ గార్డెన్‌లో నిర్వహించే ఎస్టీయు వజ్రోత్స వ వేడుకలకు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా ఉపాధ్యక్షుడు శివప్రసాద్, జిల్లా కార్యదర్శి జహిరోద్దిన్, మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, మండల బాధ్యులు శివ కృపలు పాల్గోన్నారు.

## ఘన సమాజం మన రైతన్న : మహేష్‌స్వామి

**సదాశివపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆరూర్ గ్రామ శివారులో గల వ్యవసాయ క్షేత్రంలో రైతన్నలను సన్మానించడం సంతోషకరంగా ఉందని మన సమాజం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జంగం మహేష్‌స్వామి అన్నారు. దేశ సేవలో ప్రాణాలను లెక్కచేయకుండా సైన్యంలో చేరేవాడు వీరుడైతే లాభనష్టాలను లెక్కచేయకుండా పొలంలో అడుగుపెట్టే ధీరుడు రైతన్న. తాను పండించిన గింజలపై తన పేరు కూడా రాసుకోలేనటువంటి త్యాగశీలి రైతన్న. తాను పస్తులు అంటూ పది మందికి అన్నం పెట్టె గుణం రైతన్నదని మహేష్‌స్వామి అన్నారు. రైతన్నలను శాలువాలతో ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో మన సమాజం ఫౌండేషన్ కోశాధికారి సంతోష్‌స్వామి, సహాయ కార్యదర్శి చరణ్‌కుమార్, సతీష్‌కుమార్, రైతన్నలు పాల్గొన్నారు.



రైతన్నలను సన్మానించి మాట్లాడుతున్న దృశ్యం



రైతు ధర్నాకు బిఆర్ఎస్ నాయకులతో తరలివెళుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

## రైతు ధర్నాకు తరలివెళ్లిన ఎమ్మెల్యే

**సంగారెడ్డి, డిసెంబరు 23, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పిలుపు మేరకు నిర్వహించిన రైతు ధర్నాకు జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు తన అనుచరులతో కలిసి తరలివెళ్లారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతుల పట్ల అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు నిరసన తెలిపేందుకు శుక్రవారం సంగారెడ్డిలో రైతు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాణిక్‌రావుతో పాటు డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహియోద్దిన్, మండల అధ్యక్షులు ఎంజి రాములు యాదవ్, కోహీర్ మండల టిఆర్ఎస్ అధ్యక్షులు నర్సింలు, మోగుడంపల్లి జడ్పీటిసి సభ్యులు అరుణ విజయమోహన్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తాజుద్దీన్, నాయకులు ఇజ్రాయిల్ బాబి, గోవర్ధన్‌రెడ్డి, యూనిస్, రవికిరణ్ ఉన్నారు.

## పదవులు ఉన్నా లేకున్నా బ్రతికినంత కాలం పేద ప్రజలకు సేవ చేస్తా : నాగేశ్వర్ రెడ్డి




క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మద్దుల నాగేశ్వర్‌రెడ్డి

**దుబ్బాక, డిసెంబర్ 23, ప్రభాత వార్త:** దుబ్బాక నియోజకవర్గ ప్రజా సేవకై పరితపిస్తానని ఎంజెబి ట్రస్ట్ వ్యవస్థాపకుడు మద్దుల నాగేశ్వర్ రెడ్డి అన్నారు. క్రిస్మస్ పండగ సందర్భంగా శుక్రవారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ధర్మాజీపేట వార్డులో ఇండిపెండెంట్ బాప్తిస్ చర్చిలో మద్దుల నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో క్రైస్తవులతో కలసి క్రిస్మస్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరమే కాకుండా గత రెండు సంవత్సరాలుగా ఇండిపెండెంట్ బాప్తిస్ చర్చిలో క్రిస్మస్ వేడుకలను తన స్వంత ఖర్చులతో నిర్వహించడం జరుగుతుందన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో ఉన్న ప్రతి పేదవారికి అండాగ ఉంటూ తన వంతుగా సహాయం చేస్తానన్నారు. పదవులు ఉన్నా లేకున్నా తాను బ్రతికినంత కాలం పేద ప్రజలకు సేవ చేస్తూ జీవిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రూబెన్ పాస్టర్ నర్సింగ్, రేవ అనోక్ అధ్యాపకులు ఆర్మూర్, దర్మాజీపేట ఇండిపెండెంట్ బాప్తిస్ చర్చి పాస్టర్ ప్రభుదాస్, సంగం సభ్యులు, సభ్యులు మహేష్, విజయ్, రవి, శ్రీను, రాజు, సభ్యులు పాల్గొన్నారు.

## దేశానికి రైతే రాజు : బిజెపి జిల్లా అధ్యక్షుడు

**మెదక్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:**

రైతు కష్టపడి పంటను పండిస్తేనే నలుగురు తిండి తినకలుగుతున్నారని, దేశానికి రైతే ఆదర్శమని, బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం చిన్నశంకరంపేట పట్టణంలో బిజెపి కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జాతీయ కిసాన్ దివాస్ కార్యక్రమంలో ఆయన పాల్గోని మండల రైతులను ఘనంగా సత్కరించారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా బిజెపి పని చేస్తుందని, ప్రధాన మంత్రి రైతులకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. అనంతరం మరణించిన రైతులకు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు నందు జనార్ధన్‌రెడ్డి, తాళ్ళపల్లి రాజశేఖర్, పరిణిత, విజయ్, మండల అధ్యక్షుడు పోగుల రాజు, వివిధ గ్రామాలకు చెందిన రైతులు, నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.



రైతులను సత్కరిస్తున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్



జోగిపేటలో అయ్యప్ప స్వామి ఆభరణాల ఊరేగింపు

## ఆర్భాటంగా అయ్యప్పస్వామి ఆభరణాల ఊరేగింపు

**జోగిపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** అయ్యప్పస్వామి మహాపడిపూజను పురస్కరించుకుని జోగిపేటలో స్వామి ఆభరణాల ఊరేగింపు కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. శుక్రవారంనాడు జోగిపేటలోని శ్రీ రాజరాజేశ్వరి ఆలయం నుంచి అయ్యప్పస్వామి ఆభరణాల ఊరేగింపును ప్రారంభించి క్లాక్‌టవర్, గౌని చౌరస్తా, పోచమ్మగుడి, హనుమాన్ మందిరంల మీదుగా అయ్యప్పస్వామి ఆలయంవరకు ఘణంగా నిర్వహించారు. శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి సేవా సమిత ఆధ్వర్యంలో ఈ ఆభరణాల ఊరేగింపు కార్యక్రమం జరిగింది. కాగా కేరళ వాయిద్య బృందం ఆధ్వర్యంలో సన్నాయిమేళం, అయ్యప్పస్వామి మాలధారుల నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అందోలు శాసనసభ్యులు చంటి క్రాంతికిరన్ ఈ ఊరేగింపులో పాల్గొని అయ్యప్పస్వాములఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జోగిపేట ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పి.శివశేఖర్, కౌన్సిలర్ రంగ సురేష్, మాజీ కౌన్సిలర్ తుపాకుల సునీల్‌కుమార్, పులుగు గోపాల్‌రావు, మాజీ మార్కెట్ కమిటి ఛైర్మెన్లు డి.బి.నాగభూషణం, మన్‌సాన్‌పల్లి మల్లిఖార్జున్, మున్సిపల్ ఛైర్మెన్ గూడెం మల్లయ్య, నాయకులు అల్లె శ్రీకాంత్, సార శ్రీధర్, చాపల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

### నేడు జోగిపేట పిజి కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

**జోగిపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** జోగిపేట పిజి కళాశాలలో శనివారం నాడు ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ, లైబ్రరీ సైన్స్ రెండు సంవత్సరాల కోర్సులలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీన్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పిజి ఎంట్రెన్స్ రాసి ర్యాంకు పొందలేనివారు అడ్మిషన్లకోసం శనివారం సాయంత్రం లోపు కళాశాలలో సంప్రదించాలని ఆయన కోరారు.

## బాధిత కుటుంబాలకు ఎంపి పరామర్శ



బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న ఎంపి ప్రభాకర్‌రెడ్డి

**దుబ్బాక, డిసెంబర్ 23, ప్రభాత వార్త:** దుబ్బాక మండల పరిధిలోని రఘోత్తంపల్లి గ్రామ ఎంపిటిసి పోలబోయిన లక్ష్మి, బిఆర్ఎస్ నాయకుడు పోలబోయిన నారాగౌడ్ తల్లి ఆగమ్మ మృతి చెందగా ఇట్టి విషయం తెలుసుకున్న మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి శుక్రవారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే గంభీర్‌పూర్ గ్రామ సర్పంచ్ కరికె భాస్కర్ తండ్రి శంకరయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సిద్దిపేట ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి శంకరయ్య ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని మేరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. వీరి వెంట జడ్పిటిసి కడతాల రవింధర్ రెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ శేర్ల కైలాసం, డిసిసిబి ఉమ్మడి జిల్లా డైరెక్టర్ బక్కి వెంకటయ్య, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు మంద చంద్రసాగర్, సర్పంచులు, ఎంపిటిసిలు, మండల పార్టీ బిఆర్ఎస్ అధ్యక్షుడు బానాల శ్రీనివాస్, నాయకులు చింతల క్రిష్ణ, కొత్త కిషన్ రెడ్డి, కృష్ణమరాజు, దొందడి తిరపతి రెడ్డి, నాయకులు ఉన్నారు.

## అమావాస్య పూజలందుకున్న కేతకి సంగమేశ్వరుడు

**ఝురాసంగం, డిసెంబరు 23, ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా పేరొందిన మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీ దేవి సమేతంగా కొలువున్న శ్రీకేతకి సంగమేశ్వరుడు శుక్రవారం భక్తులచే అమావాస్య పూజలు అందు కున్నాడు. ఆలయానికి తెలంగాణతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు తమ పిల్లా పాపలతో చేరుకుని అలయం ఆవరణలోని అమృతగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి ఆలయంలోని గర్బగుడిలో జంగమ స్వాములు మంత్రాలు వల్లిస్తుండగా భక్తులు ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహించారు. అమృతగుండంలోని శివలింగానికి భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి మొక్కులు చెల్లించుకన్నారు.



రైతు దినోత్సవంపై అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపాల్ ప్రవీణ

## తారా కళాశాలలో జాతీయ రైతు దినోత్సవం

**సంగారెడ్డి టౌన్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని తారా ప్రభుత్వ కళాశాల (ఏ)లో శుక్రవారం జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు అందచేశారు. వ్యవసాయంలో ప్రపంచానికి భారతదేశం ఆదర్శంగా ఉందన్నారు. పురాతన కాలంలోనే బాస్మతి బియ్యాన్ని ప్రపంచానికి భారతదేశం పరిచయం చేసిందని గుర్తు చేశారు. అందరికి అన్నం పెట్టే అన్న దాతుల నేడ అవస్థలకు గురవడం బాధకరమని వాపోయారు. రైతుకు చేయుత అందించే పథకాలను పారదర్శకంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించకపోతే భూసారం తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. యాజమాన్య పద్ధతులు పాటిస్తూ పంటలను సాగు చేయాలని వివరించారు. రైతులకు గిటుబాట ధర, మార్కెట్ సౌకర్యం కల్పిస్తే వ్యవసాయ లాభసాటిగా సాగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ వెంకటేశం, అర్థశాస్త్ర అధ్యాపకుల, ఎస్ఎస్ అధికారి డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ పద్మజ, విద్యార్థులు సిహెచ్ కిషన్, అమర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

### ఆల్ ఇండియా మిల్లెట్స్ సమావేశం

**ఝురాసంగం, డిసెంబరు 23, ప్రభాతవార్త:** మండలంలోని బిడెకన్నె గ్రామంలో మహిళా రైతు చిన్న చంద్రమ్మ వ్యవసాయ పొలంలో శుక్రవారం ఆల్ ఇండియా మిల్లెట్స్ సమావేశం నిర్వహించారు. రైతు చిన్న చంద్రమ్మ తన పొలంలో అంతర్ పంటల సాగు (శనగలు, గడ్డి నువ్వులు, జొన్నలు, సిరి శనగ, బటగాళ్లు, లంకలు) తీరుపై రైతులను అడగితెలుసుకున్నారు. పాత పంటల అంతర్‌పంటల సాగుతో కలిగే లాభాలపై రైతు వివరించారు. పాత పంటల సాగుతో భూసారం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో భూసార పరీక్ష నిపుణులు ఈస్వామి, శ్రీదర్, రైతులు చంద్రమ్మ, స్వామి దాస్ తదితరులు పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా రైతు దినోత్సవం

**ఉత్తమ రైతులకు సన్మానం**



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**సదాశివపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని బసవ సేవా సదన్‌లో తెలంగాణ మంజీర రైతు సమాఖ్య అధ్యక్షులు పృధ్వీరాజ్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంగారెడ్డి బిజెపి అసెంబ్లి ఇన్‌చార్జి రాజేశ్వర్‌రావుదేశ్‌పాండే, రైతు సంఘాల నాయకులు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఓదెల మాణిక్‌రావు, రాఘవేందర్‌రెడ్డి, సంగారెడ్డి జిల్లా రైతు రక్షణ సమితి అధ్యక్షులు రంగాగౌడ్, రాజవర్ధన్‌రెడ్డి, బ్రహ్మకుమారి ఇంచార్జి, రవీందర్ ప్రధాన కార్యదర్శి సంగ్‌శెట్టి ఉపాధ్యక్షులు, జైపాల్, వెంకట్‌రావు, సిద్దప్ప, శ్రీనివాస్, విజయ్‌కుమార్, భూపాల్‌రెడ్డి, మాణిక్‌రావు, కౌన్సిలర్ దామోదర్, శంకర్, శివయ్యలు పాల్గొన్నారు, ఈ సందర్భంగా సంగారెడ్డి బిజెపి అసెంబ్లి ఇన్‌చార్జి రాజేశ్వర్‌రావుదేశ్‌పాండే, మాట్లాడుతూ రైతులను ఎల్లవేళలో అందుబాటులో ఉండానని, సమస్యల పట్ల ఉధ్యమలు చేయడానికి సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఉత్తమ రైతులను శాలువాలతో సన్మానించారు.

### జీస్క్వేర్ తొలి ప్రాజెక్టు ప్రారంభం

దక్షిణ భారత దేశంలోనే అతిపెద్ద ప్లాట్ ప్రమోటర్ జీస్క్వేర్ హౌజింగ్ హైదరాబాద్‌లో తొలి స్పోర్ట్స్ థీమ్‌లగ్జరీ ప్లాట్ కమ్యూనిటీని బీఎన్‌రెడ్డి నగర్‌లో ప్రారంభించింది. 65 ఎకరాల్లో జీస్క్వేర్ ఈడెన్ గార్డెన్ పేరిట అత్యుత్తమ సదుపాయాలతో దీని అందుబాటులోకి తెచ్చింది. ఈ ప్రాజెక్టులో 484 ప్రీమియం రెసిడెన్షియల్ ప్లాట్లున్నాయి. జీహెచ్‌ఎంసీ టీఎస్ రెరా ఆమోదించిన లేఅవుట్‌అని అన్ని అనుమతులున్నాయని సంస్థ పేర్కొంది.